


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## కడపలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్

- మొదటిదశలో రూ.4,500 కోట్ల పెట్టుబడి
- జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం
- వచ్చే జనవరికి పనులు ప్రారంభించాలని నిర్దేశం


7

## తప్పులను సరిదిద్దేందుకే
# సింగపూర్ వచ్చా

- గత ప్రభుత్వం నిర్వాకంతోనే గ్యాప్ వచ్చింది
- మళ్లీ పొరపాట్లు రాకుండా బాధ్యత తీసుకుంటా
- కర్మభూమిలో ఎదగండి..జన్మభూమి కోసం నిలవండి
- పీ4తో పేదరిక నిర్మూలనకు సహకరించండి
- ఏపీకి విమాన సర్వీసు కోసం మోదీతో మాట్లాడతా
- కలిగిన అసౌకర్యానికి బాధపడుతున్నా..
- ఏపీ బ్రాండ్‌ను తిరిగి నెలకొల్పడానికే వచ్చాను
- పెట్టుబడులు పెట్టడం బాధ్యతగా తీసుకోవాలి
- మీ గ్రామాల్లో పేదలకు మార్గదర్శులుగా మారండి
- తెలుగు డయాస్పొరాలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2





*"గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్‌తో గ్యాప్ వచ్చింది.. వాటిని సరిదిద్దేందుకే సింగపూర్ వచ్చాను. రాష్ట్రంలో ఏ ఒక్కరు తప్పు చేసినా తెలుగు వాళ్లే చేశారంటారు. సింగపూర్‌కు కలిగిన అసౌకర్యానికి బాధపడుతున్నా..2019లో మన ప్రభుత్వమే కొన సాగి ఉంటే అమరావతి సింగపూర్ స్థాయికి చేరేది. మళ్లీ ఇలాంటి పొరపాట్లు రాకుండా చూసుకోవాలి. ఈ బాధ్యత తీసుకుంటా" అని సీఎం చంద్రబాబు భావోద్వేగ ప్రసంగం చేశారు. సింగపూర్ పర్యటనలో భాగంగా తెలుగు డయాస్పొరాలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.*



## సింగపూర్ పెట్టుబడులకు
# గేట్ వే ఏపీ

- కొత్త పాలసీలతో అత్యంత అనుకూలం
- డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ రంగాలలో విస్తృతంగా అవకాశాలు
- భారత హైకమిషనర్‌తో భేటీలో సీఎం చంద్రబాబు
- ఏపీలో పెట్టుబడులకు సింగపూర్ సంస్థల గ్రీన్‌సిగ్నల్

- వివరాలు 3లో...





# లాజిస్టిక్ హబ్‌గా ఏపీ

6

- పెట్టుబడులతో రండి..చంద్రబాబు పిలుపు
- సింగపూర్ కంపెనీలతో వరుస సమావేశాలు
- గృహ నిర్మాణంపై సుర్బానా జురాంగ్ ఆసక్తి
- ఫ్యాబ్రికేషన్ ఫ్యాక్టరీకి ఎవర్సెండై సుముఖం

# ఎన్ఆర్ఐలే బ్రాండ్ అంబాసిడర్లు



4




- భారత్ ఎఫ్‌డీఐలలో సింహభాగం సింగపూర్‌వే
- రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకురావాలి
- ఐదేళ్లలో జరిగిన నష్టం వడ్డీతో సహా తీసుకొస్తాం
- సింగపూర్ తెలుగు డయాస్పొరాలో మంత్రి లోకేష్

# తప్పులను సరిదిద్దేందుకే సింగపూర్ వచ్చా

- గత ప్రభుత్వం నిర్వాకంతోనే ఆ దుస్థితి
- కలిగిన అసౌకర్యానికి బాధపడుతున్నా..
- 2019లో వచ్చి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది
- మళ్లీ పొరపాట్లు రాకుండా బాధ్యత తీసుకుంటా
- ఏపీ బ్రాండ్‌ను తిరిగి నెలకొల్పడానికే వచ్చాను
- కర్మభూమిలో ఎదగండి..జన్మభూమికి నిలవండి
- పెట్టుబడులు పెట్టడం బాధ్యతగా తీసుకోవాలి
- పీ4తో పేదరిక నిర్మూలనకు సహకరించండి
- మీ గ్రామాల్లో పేదలను దత్తత తీసుకోండి
- ఏపీకి విమాన సర్వీసు కోసం మోదీతో మాట్లాడతా
- ప్రతి దేశ రాజధానిలో వేంకటేశ్వర ఆలయం ఉండాలి
- తెలుగు డయాస్పొరాలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- సింగపూర్‌లో హర్షధ్వానాలతో ఆత్మీయ స్వాగతం






సింగపూర్: విదేశాల్లో స్థిరపడి సంపద సృష్టిస్తున్న తెలుగు వాళ్లు జన్మభూమిని మరిచిపోకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు కోరారు. ఐదురోజుల సింగపూర్ పర్యటనలో భాగంగా తొలి రోజున ఆదివారం స్థానికంగా ఉన్న వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో తెలుగు డయాస్పొరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషి యా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సింగపూర్ సహా మలేషియా, థాయ్‌ల్యాండ్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా దేశా ల్లో స్థిరపడ్డ తెలుగు ప్రజలు హాజరయ్యారు. సీఎం సభా ప్రాంగ ణానికి రాగానే సభకు హాజరైన వారంతా లేచి నిలబడి హర్ష ధ్వానాలు చేశారు. మా తెలుగు తల్లి గీతాలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం తెలుగుదనం ఉట్టిపడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చంద్రబాబు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని.. తన సింగపూర్ పర్యటన ఉద్దేశాలను వివరించారు.

**ఎక్కడికి వెళ్లినా తెలుగువారే..**

ప్రపంచంలో మారుతున్న పరిణామాలను తెలుగు ప్రజలు అందిపుచ్చుకున్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలు గుదేశం ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు తెలుగు ప్రజల జీవితా లను మార్చాయి. ప్రపంచవ్యాప్తంగా 120 పైగా దేశాల్లో తెలుగు ప్రజలు స్థిర పడ్డారు. ఏ దేశానికైనా వెళ్లి గట్టిగా తెలుగులో మాట్లాడితే అక్కడు న్న తెలుగు వారు ఓ పది నిమిషాల్లోనే వచ్చే పరిస్థితి వచ్చేసింది. ప్రపంచంలోని చాలా దేశాలకు తెలుగు వాళ్లు వెళ్లడమే కాదు.. ఆయా దేశాల్లోని స్థానికులకంటే ఎక్కువగా సంపాదిస్తున్నారు. అమెరికాలో ఉండే స్థానికులకంటే.. తెలుగు వారి తలసరి ఆదాయం చాలా ఎక్కువగా ఉంది. నాదెళ్ల సత్య లాంటి వాళ్లు మైక్రో సాఫ్ట్ లాంటి ప్రముఖ కంపెనీలకు సీఈఓలుగా ఉన్నారు. ప్రపంచంలోని చాలా కంపెనీలకు సేవలు అంది స్తూ మన తెలుగు వాళ్లు వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. సింగపూర్‌లో 40 వేల మంది తెలుగు వాళ్లు నివాసం ఉంటున్నారు. తెలుగు వాళ్లు ఏయే దేశాల్లో స్థిర పడ్డారో.. ఆ దేశం వారికి కర్మభూమి.. అవకాశాలు కల్పించిన ఆ దేశాభివృద్ధి కోసం పనిచేయాలి. అదే సమయంలో పుట్టిన గడ్డను తెలుగు వాళ్లు మరువకూడదు. భార తదేశం..ఆంధ్రప్రదేశ్ వారి జన్మభూమి. ఆ జన్మభూమి అభివృద్ధి కోసం తెలుగు వాళ్లు పని చేయాలి. పెట్టుబడులు పెట్టాలి. అక్కడి పేదలకు చేయూత అందించాలి. భారత్‌లో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు కట్టిన పన్నులతో మీరు ఈ స్థాయికి ఎదిగారు.. ఎన్నో అవకాశాలు పొందారు. కాబట్టి జన్మభూమి అభివృద్ధికి కృషి చేయడం.. పెట్టుబడులు పెట్టడం అనేది బాధ్యతగా తీసుకోవాలి. నేను ఏ దేశం వెళ్లినా... అక్కడి తెలుగు వారిని తప్పకుండా కలు స్తానని చెప్పారు.

**గత ప్రభుత్వ నిర్వాకంతో గ్యాప్ వచ్చింది**

సింగపూర్ దేశం అంటే నాకు చాలా అభిమానం.. గౌరవం. నీతి, నిజాయితీలకు సింగపూర్ దేశం నిలువెత్తు నిదర్శనం. ఈ దేశంలో అవినీతి తక్కువ. సింగపూర్ రోడ్ల మీద ఒక్క కాగితం ముక్క కూడా కన్పించదు. చాలాకాలం క్రితమే చెత్తను కూడా ఎనర్జీగా కన్వర్ట్ చేసే విధానాన్ని సింగపూర్ ఆచరణలో పెట్టింది. అదే తరహా విధానాన్ని హైదరాబాద్ నగరంలో అమలు చేశాను. చాలా మంది రాజకీయ నేతలు సింగపూర్ వచ్చి ఎంజాయ్ చేసి వెళ్తారు.. కానీ ఏపీ సీఎం మాత్రం ఇక్కడికి వచ్చి తాను చేసిన మంచి పనులను అమలు చేస్తున్నారని సింగపూర్ దేశ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ చెప్పారు. ఇలాంటి సింగపూర్ ప్రభుత్వంతో ఏపీకి గ్యాప్ వచ్చింది. నేను అడిగిన వెంటనే ఉచితంగా అమ రావతి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేయడానికి సింగపూర్ ప్రభుత్వం అంగీకరించింది. సింగపూర్ ప్రభుత్వం చాలా దేశాల్లో టౌన్ షిప్‌లు కట్టింది. కాబట్టి సీడ్ క్యాపిటల్ నిర్మాణం సింగపూర్ ప్రభుత్వానికే అప్పగించాను. కానీ 2019లో ప్రభుత్వం మారి సిం గపూర్‌ను తప్పు పట్టే పరిస్థితి తీసుకువచ్చారు. వాటిని సరిదిద్ది.. రికార్డులు సరి చేయడానికే సింగపూర్ వచ్చాను. ఏపీ బ్రాండ్‌ను సింగపూర్‌లో తిరిగి నెలకొల్పడానికే వచ్చాను. మన రాష్ట్రంలో ఏ ఒక్కరు తప్పు చేసినా.. తెలుగు వాళ్లే చేశారంటారు. ఆ అభిప్రా యాన్ని సింగపూర్ ప్రభుత్వంలో.. సింగపూర్ కంపెనీల్లో తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాను. సింగపూర్‌కు కలిగిన అసౌకర్యానికి బాధపడుతున్నానని వారికి చెబుతున్నాను. సింగపూర్ ప్రభుత్వం మళ్లీ సీడ్ క్యాపిటల్ నిర్మాణానికి ముందుకు రాకపోవచ్చు. జరిగిన వాస్తవాలను మాత్రం వారికి తెలియచేస్తాను. 2019లో కూడా మన ప్రభుత్వమే కొనసాగి ఉంటే.. అమరావతి సింగపూర్ స్థాయి కి చేరేది. కానీ 2019 ఎన్నికల్లో గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇలాంటి పొరపాట్లు రాకుండా చూసుకోవాలి. ఈ బాధ్యత నా మీదే కాదు.. మీ మీద కూడా ఉందని భావోద్వేగంగా స్పందించారు.

**పీ4కు సహకరించండి..పెట్టుబడులతో రండి**

గతంతో పోల్చుకుంటే ఇప్పుడు సాంకేతికంగా చాలా అంశాలు అందుబాటులోకి వచ్చాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ప్రకటించాం. సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. పోర్టులు ఎక్కువగా నిర్మించుకోవచ్చు. పోర్టు ఆధారిత పరిశ్రమలు పెద్దఎత్తున నెలకొల్పవచ్చు. ఏపీలో 20 పోర్టులు వస్తాయి..15-20 ఎయిర్‌పోర్టులకు అవకాశం ఉంది. అద్భుత అభివృద్ధికి ఆస్కారం ఉంది. భారతదేశానికే లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ ఉంటుంది. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేష న్, టాటా సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. చాలామంది తెలుగు వాళ్లు విదేశాల్లోని ప్రముఖ సంస్థల్లో కీలక స్థానాల్లో ఉన్నారు. ఇలాం టి వారు తమ అనుభవాన్ని ఏపీకి అందించవచ్చు. పెట్టుబడులు పెట్టేలా..సర్వీస్ ప్రొవైడర్లుగా ఉండొచ్చు.. మీరు ఏం చేయాలనుకున్నా పూర్తిగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. ఒకప్పుడు తెలుగువారు విదేశాల్లో ఉద్యోగులుగా మాత్రమే ఉండేవారు. కానీ ఇప్పుడు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగారు. ఆయా దేశాల్లో తెలుగు వాళ్లు ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచన చేస్తాం. ఎన్నార్టీ విభాగం ద్వారా సేవలు అందిస్తాం. ఐటీనే కాదు.. పారిశ్రామికవేత్తలను కూడా ప్రమోట్ చేస్తాను. వివిధ దేశాల్లోని పారిశ్రామికవేత్తలతో తెలుగు పారిశ్రామికవేత్తలను భాగస్వాములు చేసేందుకు ప్రయత్నిస్తాం. వారి మధ్య ఎంఓయూలు కుదుర్చుకునేలా చొరవ తీసుకుంటాం. పారిశ్రామికవేత్తలను ఏపీ గౌరవిస్తుంది. సంపద సృష్టిస్తేనే.. ప్రభుత్వానికి ఆదాయం.. ఇది జరిగితేనే సంక్షేమం చేయగలం. పీ4 కార్యక్రమం ద్వారా పేదరికాన్ని తగ్గించేందుకు నో పావర్టీ మిషన్ ప్రారంభించాను. మీ మీ గ్రామాల్లోని పేదలను దత్తత తీసుకోండి. విదేశాల్లో స్థిరపడిన తెలుగు వాళ్లు.. పీ4లో భాగస్వాములుగా ఉంటే.. నాకు అంతకు మించిన ఆనందం వేరొకటి ఉండదు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విదేశాల్లో ఉన్న తెలుగు వారు మా కోసం పని చేశారు. చేయని తప్పుకు 53 రోజులు జైల్లో ఉన్నాను. దేశ విదేశాల్లో నా కోసం పనులు వదిలిపెట్టి ఆం దోళనలు చేశారు. నా గురించి విదేశాల్లో స్థిరపడ్డ తెలుగువాళ్లు పడిన ఆందోళన.. తపన నేను ఎన్నటికీ మరువలేను. ఎన్నికల్లో కూడా స్వచ్ఛందంగా వచ్చి పార్టీ కోసం పని చేశారు. వారి రుణాన్ని నేను తీర్చుకోలేనని గుర్తు చేసుకున్నారు.

**ఏపీలో వెంకన్న ఉండడం మన అదృష్టం**

బాలాజీ మన రాష్ట్రంలో ఉండడం అదృష్టం. ఎన్ని కష్టాలున్నా.. వేంకటేశ్వరస్వామిని తలుచుకుని సంకల్పం తీసుకుంటే సమస్య పరిష్కారమై పని అయిపోతుంది. ఎన్నార్టీలకు తిరుమల వెంకన్న దర్శనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తాం. ప్రతి దేశ రాజధానిలో వేంకటేశ్వరస్వామి దేవాలయం ఉండాలి. సింగపూర్ నుంచి ఏపీలోని విజయవాడ, విశాఖ, తిరుపతికి నేరుగా విమానాలు వచ్చేలా చేస్తాం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతాం. సింగపూర్‌లో బెంగాలీ, హిందీ, తమిళ్ రెండో భాషగా ఉన్నాయి. తెలుగు కూడా రెండో భాషగా పెట్టాలని కోరుతున్నాను. ఇక్కడే ఉన్న భారత హైకమిషనర్ ఈ మేరకు చొరవ తీసుకోవాలని కోరారు.

**సరైన నాయకుడు ప్రధాని మోదీనే**

ప్రస్తుతం భారతదేశానికి ప్రజలే ఆస్తి. గతంతో పోల్చుకుంటే ప్రపంచవ్యాప్తంగా భారత దేశానికి గౌరవం పెరిగింది. ఈ సమయంలో దేశానికి సరైన నాయకుడుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్నారు. దేశంలో చాలా మంది ప్రధానులు..చాలామంది సీనియర్ లీడర్లను చూశాను. రైట్ టైమ్, రైట్ ప్లేస్, రైట్ లీడర్ నరేంద్ర మోదీ. మోదీ మనకు పెద్ద వరం. అమెరికాకు చెందిన ఓ సంస్థ చేసిన సర్వేలో మోదీ ప్రపంచంలోనే పాపులర్ లీడరుగా నెంబర్-1 స్థానంలో నిలిచారు. ప్రధానికి 75 శాతం అప్రూవల్ రేటింగ్ ఉంది. దేశానికి గుర్తింపు, సుస్థిరత మోదీ వల్లే వచ్చింది. ఇలాంటి సమయంలో ఆకాశమే హద్దుగా దూసుకెళ్లాలి. నరేంద్ర మోదీ వికసిత్ భారత్ నినాదంతో వెళ్తున్నారు. నేను స్వర్ణాంధ్ర సంకల్పంతో ముందుకెళ్తున్నాను. ఈ సమా వేశంలో పాల్గొన్న సింగపూర్ భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే మాట్లాడుతూ తెలుగు డయాస్పొరా కార్యక్రమం చూస్తోంటే.. చంద్రబాబు రాక కోసం సింగపూర్‌లోని తెలుగు ప్రజలు చాలా కాలంగా వేచి చూస్తున్నట్టుందని అన్నారు. వివిధ రంగాల్లోని పెట్టుబడులకు ఏపీ స్వర్గధామంగా ఉంటుందని చెప్పారు. భారత దేశ, ఏపీ టూరిజం అభివృద్ధికి సింగపూరులో సెటిల్ అయిన తెలుగు వాళ్లు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్, ఎన్నార్టీ ఛైర్మన్ వేమూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# సింగపూర్ పెట్టుబడులకు ఏపీ గేట్ వే




- కొత్త పాలసీలతో అత్యంత అనుకూలం
- డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీలోవిస్తృత అవకాశాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు
- సింగపూర్‌లో భారత హైకమిషనర్‌తో భేటీ
- ఏపీలో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నట్లు వెల్లడి

సింగపూర్: పోర్టులు, గ్రీన్ ఎనర్జీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. సింగపూర్‌కు చెందిన కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా ప్రోగ్రెసివ్ పాలసీలు అమల్లో ఉన్నాయని వెల్లడించారు. ఐదురోజుల పర్యటనలో భాగంగా ఆదివారం సింగపూర్ చేరుకున్న ఆయన సింగపూర్‌లో భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సింగపూర్ ప్రభుత్వంలో, పారిశ్రామికవేత్తల్లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని భారత హైకమిషనర్ తెలిపారు. వివిధ రంగాల్లో సింగపూర్ సాధించిన ప్రగతి, వృద్ధి, ఆ దేశంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పాలసీలు, సింగపూర్‌లో భారతీయుల కార్యకలాపాల గురించి వివరించారు. ఆరోగ్య రంగం, గ్రీన్ హైడ్రోజన్, ఏవియేషన్, సెమి కండక్టర్స్, పోర్టులు, పారిశ్రామిక రంగాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలపై వివరించారు. భారత్‌తో సింగపూర్ ప్రభుత్వం మంచి సంబంధాలను కలిగి ఉందని శిల్పక్ అంబులే వివరించారు. భారత్‌లో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ గతంలో సింగపూర్‌తో కలిసి అమరావతి ప్రాజెక్టును చేపట్టామని.. కొన్ని కారణాల వల్ల రాజధాని ప్రాజెక్టు నుంచి సింగపూర్ వైదొలిగిందని అన్నారు. 2019-24 మధ్య జరిగిన పరిణామాలు దీనికి కారణమన్నారు. ప్రస్తుతం తన పర్యటనలో గతంలో జరిగిన అపోహలను తొలగించి సరిచేసేందుకు ప్రయత్నిస్తానని వ్యాఖ్యానించారు. అలాగే ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు



ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త పాలసీలను, అవకాశాలను భారత హై కమిషనర్‌కు వివరించారు. ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే విశాఖలో ఎన్టీపీసీ, కాకినాడలోనూ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు పట్టాలెక్కాయని సీఎం వివరించారు. అలాగే ఇండియా క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతిలో తొలి క్యాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్టు సీఎం తెలియజేశారు. విశాఖలో దిగ్గజ ఐటీ కంపెనీ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకించి రాయలసీమలో డిఫెన్సు, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ సంస్థలు ఏర్పాటు చేసేందుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. సింగపూర్ నుంచి భారత్‌కు పెట్టుబడులు రావాలని దీనికి ఏపీ గేట్‌వేగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఏపీలో పెట్టుబడులకు అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు. మరోవైపు సింగపూర్‌లో 83 శాతం మేర పబ్లిక్ హౌసింగ్ ప్రాజెక్టులు ఉన్నాయని భారత హై కమిషనర్ వివరించారు. దీనిపై ఏపీలో చేపడుతున్న హౌసింగ్ ప్రాజెక్టుల గురించి మంత్రి నారాయణ వివరించారు. అలాగే విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, భవిష్యత్ ఆలోచనలను ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భారత హైకమిషనర్‌కు వివరించారు. ఏపీలో ఇప్పటికే ఏర్పాటు అవుతున్న ప్రముఖ విద్యాసంస్థల గురించి తెలిపిన మంత్రి ఏపీకి త్వరలో తరలివచ్చే ప్రతిష్టాత్మక విద్యా సంస్థల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.



## ఏపీ టెక్ నిపుణులకు ప్రత్యేక డిమాండ్

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టెక్ నిపుణులకు ఆగ్నేయాసియాలో ప్రత్యేకించి సింగపూర్‌లో డిమాండ్ ఉందని భారత హైకమిషనర్ సీఎంకు వివరించారు. అమెరికా తరహాలోనే ఆగ్నేసియాలోని సింగపూర్ లాంటి దేశాల విద్యార్థుల్ని, టెక్ నిపుణులను ఆకర్షిస్తున్నాయని స్పష్టం చేశారు. ఈ అంశంపై సింగపూర్‌లోని భారత రాయబార కార్యాలయం ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని ముఖ్యమంత్రికి తెలియచేశారు. సింగపూర్ నుంచి ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకా శాల గురించి ఆయన వివరించారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల ఉత్పత్తి, షిప్ బిల్డింగ్, పోర్టు కార్యకలాపాల నిర్వహణ, డేటా సెంటర్ల ఏర్పాటు, ఫార్మా తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఆసియా పసిఫిక్ దిగ్గజ కంపెనీలు ఎస్టీటీ, కెప్పెల్, కాపిటాల్యాండ్, ఈక్వినిక్స్, పీఎస్ఏ తదితర సంస్థల విస్తరణకు అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏఐ, స్టార్టప్‌లు, వైద్య పరికరాల రంగంలో పరిశోధన, ఏపీ, సింగపూర్ యూనివర్సిటీల మధ్య భాగస్వామ్యం కుదుర్చుకునే అంశంపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.









## సింగపూర్‌లో సీఎం చంద్రబాబుకు

# ఘన స్వాగతం

ఐదురోజుల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం సింగపూర్ చేరుకున్నారు. సింగపూర్‌కు చేరుకున్న సీఎంకు స్థానిక తెలుగు ప్రజలు, పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, ఏపీఎన్ఆర్టీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి తాను బసచేసే హోటల్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రుల బృందానికి స్థానిక తెలుగు కుటుంబాలకు చెందిన వారు స్వాగతం పలికారు. సీఎంకు స్వాగతం పలికేందుకు సంప్రదాయ వస్త్రధారణలో తెలుగు కుటుంబాలకు చెందిన మహిళలు తరలివచ్చారు.. హారతులు పట్టారు. చిన్నారులు కూచిపూడి నృత్యాలతో స్వాగతించారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఆయన బస చేస్తున్న హోటల్ ప్రాంగణంలో తెలుగు కుటుంబాల సందడి నెలకొంది.













# ఎన్ఆర్ఐలే బ్రాండ్ అంబాసిడర్లు!

- భారత్ ఎఫ్‌డీఐలలో సింహభాగం సింగపూర్‌వే
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రోల్ మోడల్‌గా తీసుకున్నాం
- ఏపీలో సింగపూర్ ఎఫ్‌డీఐలకు సహకరించండి
- 20 లక్షల ఉద్యోగాలు మా నినాదం..మా విధానం
- ఐదేళ్లలో జరిగిన నష్టం వడ్డీతో సహా తీసుకొస్తాం
- పీ4 పేదరిక నిర్మూలనలో భాగస్వాములు కండి
- తెలుగు డయాస్పోరాలో లోకేష్

సింగపూర్: ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ ఎంతలా నాశనమైందో మీకు తెలుసు..రాష్ట్ర పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడుతోందో చూస్తున్నారు.. సీఎం చంద్రబాబుపై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నమ్మకమే మన పెట్టుబడి..మన రాష్ట్రంలో ఉన్న అవకాశాలను ప్రచారం చేసి పెట్టుబడులు రాబడదామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. సింగపూర్ ఓవిస్ ఆడిటోరియంలో ఏపీఎన్ఆర్‌టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేష్ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్ఆర్ఐలే మా బ్రాండ్ అంబాసిడర్లు.. రాష్ట్రాభివృద్ధిలో ఎన్ఆర్ఐలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో విదేశీ పెట్టుబడులు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. మన దేశానికి వచ్చే విదేశీ పెట్టుబడుల్లో సింగపూర్ నుంచే అధికశాతం ఉంటాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి మొత్తం 81. 04 బిలియన్ల విదేశీ ప్రత్యక్ష పెట్టబడులు వస్తే అందులో సింగపూర్ నుంచే దాదాపు 14.94 బిలియన్ల పెట్టుబడులు వచ్చాయి. మొత్తం ఎఫ్‌డీఐలలో సింగపూర్ నుంచి 19 శాతం ఉన్నాయి. ఈ పెట్టుబడుల్లో అధిక శాతం ఏపీకి వస్తే మన రాష్ట్రం మరో సింగపూర్ అవుతుంది. సింగపూర్, మలేషియా, థాయిలాండ్, వియత్నాం, ఫిలిప్పీన్స్, హాంకాంగ్, ఇండోనేషియా, జకార్తా, బాలిలో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు మేమున్నాం. ఏపీఎన్ఆర్‌టీ ద్వారా మీ సమస్యలు పరిష్కరించడంతో పాటు మన తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలు కాపాడటానికి మేము పనిచేస్తున్నాం. ఇక్కడ ఉద్యోగులుగా ఉన్న మీలో చాలామంది మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి యాజమానులుగా మారడానికి అనేక అవకా శాలు ఉన్నాయి. మీరు స్టార్టప్‌లు పెట్టాలన్నా, పరిశ్రమలు పెట్టాల న్నా ఈడీబీ సేవలు ఉపయోగించుకోవాలి. ఇందుకు మన రాష్ట్రం మీకు సాదర స్వాగతం పలుకుతోంది.

### మీరు ఎన్ఆర్ఐలు కాదు..ఎంఆర్ఐలు

నాకు ఇష్టమైన, నేను స్ఫూర్తి పొందిన నాయకుల్లో లీ కువాన్ యూ ఒకరు. 31 ఏళ్లు నిరంతరంగా ప్రధాన మంత్రిగా పనిచేసి ఒక్క మత్స్యకార గ్రామాన్ని గ్లోబల్ ఎకనమిక్ పవర్ హౌస్‌గా మార్చారు. సింగపూర్‌లో తెలుగు వారి ఉత్సాహం సూపర్. ఎయిర్ పోర్ట్‌లో ల్యాండ్ అయిన దగ్గర నుంచి తెలుగు ప్రవాసుల సమావేశం వరకు ఎక్కడ చూసినా తెలుగువాళ్లే. నేను సింగపూర్‌లో ఉన్నానా లేక సింహాచలంలో ఉన్నానా అన్న సందేహం వచ్చింది. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన తెలుగు వారి ఆధిపత్యమే కనిపిస్తోంది. ఇక్కడికి వచ్చాక కూడా నాకో విషయం అర్థం అయింది. సింగపూర్‌ను శాసించేది కూడా తెలుగువాళ్లే. అందరూ మిమ్మల్ని ఎన్నారైలు అంటారు అంటే ప్రవాస భారతీయులు. కానీ నా మనసులో ఎప్పుడు మీరు ఎంఆర్ఐలే..అంటే అత్యంత విశ్వసనీయ భారతీయులు(మోస్ట్ రిలియబుల్ ఇండియన్స్)

### పపంచపటంలో నిలిపిన సీబీఎన్

తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టీడీపీ. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు. తెలుగు వారిని ప్రపంచపటంలో నిలబెట్టింది మన బ్రాండ్ సీబీఎన్. చంద్రబాబు ఆ రోజు ఐటీ అంటే కంప్యూటర్లు తిండి పెడతాయా అని కొందరు విమర్శలు చేశారు. ఆయన ఇంజినీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేసి నప్పుడు కూడా విమర్శించారు. కానీ ఈ రోజు ఆ కంప్యూటర్లతోనే తెలుగువాళ్లు ప్రపంచాన్ని శాసిస్తున్నారు. అదీ విజనరీ.. అదీ సీబీ ఎన్ బ్రాండ్. ప్రపంచవ్యాప్తంగా 30 లక్షల మంది తెలుగు ప్రవాస భారతీయులు ఉన్నారు. ఒక్క ఫార్ ఈస్ట్‌లోనే 3 లక్షల మంది ఉన్నారు. సింగపూర్‌లో జరుగుతున్న ఈ తెలుగు ప్రవాసుల సమావేశానికి మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, ఇతర ఫార్ ఈస్ట్ దేశాల నుంచి పెద్దఎత్తున తెలుగువారు తరలివచ్చారు...అదీ మన శక్తి.




### ఎన్నికల్లో ఎన్ఆర్ఐల కీలకపాత్ర

కష్టపడి చదువుకుని విదేశాల్లో సెటిల్ అయ్యారు. ఉన్నత ఉద్యోగాలు, వ్యాపారాల్లో రాణిస్తూ తెలుగు వారు సత్తా చాటుతున్నారు. మనిషి సింగపూర్, మలేషియాలో ఉన్నా మీ మనసంతా ఎప్పుడూ మన రాష్ట్రంపైనే ఉంటుంది. రాష్ట్రంపై మీకు ఎంత ప్రేమ ఉందో గత ఎన్నికల్లో చూశాను. రాష్ట్రంలో సైకో పాలన పోవాలని ప్రపంచంలో ఉన్న తెలుగు వారంతా ఏకమయ్యారు. చంద్రబాబును అరెస్ట్ చేసి 53 రోజులకు జైలులో పెట్టినప్పుడు బాధపడ్డాం. రాష్ట్రం కోసం, ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తిని అన్యాయంగా జైల్లో పెట్టారు.. ఇటువంటి రాజకీయాలు అవసరమా అని బ్రాహ్మణి నాతో అంది. అప్పుడు నేను కూడా ఆలోచ నలో పడ్డాను. కానీ అదేరోజు హైదరాబాద్‌లో ఉన్న ఐటీ నిపుణులు అంతా కలిసి ఒక భారీ కన్సర్ట్ నిర్వహించారు. ఆయనని జైలులో పెట్టిన 53 రోజులు వివిధ దేశాల్లో ఉన్న తెలుగువారు రోడ్ల పైకి వచ్చి నిరసన తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మీరంతా సెలవులు పెట్టి మరీ రాష్ట్రానికి వచ్చి పనిచేశారు. కూటమి ప్రభుత్వం 94 శాతం స్ట్రైక్ రేట్‌తో 164 సీట్లు గెలవడంలో ఎన్ఆర్ఐలు కీలక పాత్ర పోషించారు. ఎన్ఆర్ఐలకు నాలుగు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి గెలిపించుకున్నాం. నామినేటెడ్ పోస్టులు కూడా ఇచ్చాం.

### మన బ్రాండ్ సీబీఎన్

ప్రతి దేశానికి, ప్రతి వస్తువుకి ఒక బ్రాండ్ ఉంటుంది..సింగపూర్ అంటే అభివృద్ధి.. ఏపీలో అభివృద్ధి అంటే సీబీఎన్.. ఇది మన బ్రాండ్. సీబీఎన్ బ్రాండ్‌తో ప్రపంచంలో ఎక్కడికెళ్లినా పెట్టుబడులు వస్తాయి. బ్రాండ్ ఏపీ ప్రమోషన్ కోసం మేము ఇక్కడికి వచ్చాం. రాష్ట్రానికి పెట్టుబడులను సాధించే మా ప్రయత్నాలకు మీ సహకారం అవసరం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు రోల్ మోడల్‌గా సింగపూర్‌ను ఆదర్శంగా తీసుకుని నూతన పారిశ్రామిక విధానాలు అమలు చేస్తున్నాం. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అపారమైన వనరులు ఉన్నాయి. అభివృద్ధికి చాలా అవకాశాలు ఉన్నాయి. దాదాపు 1000 కిలోమీటర్లకు పైగా తీరప్రాంతం, పోర్టులు, విమానాశ్రయాలు, హైవేలు, నౌకాశ్రయాలు, భూములు కనెక్టివిటీ ఉన్న మన రాష్ట్రం పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్ కానుంది. క్వాంటం వ్యాలీతో ప్రపంచమే మన వైపు చూస్తుంది. టీసీఎస్, కాగ్నిజెంట్, ఏఎన్ఎస్ఆర్, సత్వ, సిఫీ, గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీకి వస్తున్నాయి. ఎస్ఆర్ఎం, విట్, అమృత లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు రాష్ట్రానికి వచ్చాయి. బిట్స్ పిలానీ త్వరలోనే రాష్ట్రానికి రానుంది.

### ఉద్యోగాల కల్పనే మన నినాదం

మానవవనరులు, మౌలిక సాదుపాయాలున్న మన రాష్ట్రానికి పెట్టుబడుల ప్రతిపాదనలతో రండి.. అనుమతులు తీసుకుని వెళ్లండి.. యువతకు ఉద్యోగాలను కల్పించండి.. 20 లక్షల ఉద్యోగాల కల్పన- ఇదే మన నినాదం.. మన విధానం. అప్పట్లో చంద్రబాబు ఇచ్చిన పిలుపుతో జన్మభూమి కార్యక్రమానికి ఎన్ఆర్ఐలు అండగా నిలిచారు. నేడు జీరో పావర్టీ లక్ష్యంగా ఆయన తలపెట్టిన పీ4కి ఎన్ఆర్ఐల సహకారం కోరుతున్నాం. పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవాలన్నదే చంద్రబాబు కోరిక. ఆరోగ్యవంతమైన, సంపన్నవంతమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ కోసం మనమంతా కలిసి పనిచేద్దాం. పీ4లో మార్గదర్శిగా చేరండి.. పేద కుటుంబాలకు ఆసరాగా నిలవాలని పిలుపునిచ్చారు.

## ఐదేళ్లు నష్టపోయిందంతా వడ్డీతో సహా తీసుకొస్తాం

ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారు నడుస్తోంది..ఐదేళ్లలో నష్టపోయిందంతా వడ్డీతో సహా తీసుకొస్తాం. ఇతర దేశాల్లో అవకా శాలను అందిపుచ్చుకునేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఎంఎస్ఎంఈ కంపెనీలను కూడా ప్రోత్సహిస్తాం. ప్రపంచవ్యాప్తంగా 80 శాతం ఉద్యోగాలు ఎంఎస్ఎస్ఈల ద్వారానే వస్తున్నాయి. టీసీఎస్‌లో 35 శాతం తెలుగువారు పనిచేస్తున్నారు, అందుకే ఏపీకి వస్తున్నామని టాటా చైర్మన్ చంద్రశేఖరన్ చెప్పారు. ఎమ్మెల్యేల్లో 50 శాతం మంది కొత్తవారు ఉన్నారు..మంత్రి వర్గంలో 17 మంది కొత్తవారు..మీరంతా సహకరిస్తే ఏపీని నెంబర్ 1గా తయారుచేస్తాం. అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు తీయిస్తాం. ఈరోజు నా జీవితంలో మర్చిపోలేని రోజు. సింగపూర్‌లో ఇంతమంది తెలుగువారు రావడం ఎప్పుడూ చూడలేదు. ఇక్కడ ఉన్నవారిలో ఒక ఎనర్జీ కనపడుతోంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న కసి మీలో ఉంది. ఏపీఎన్ఆర్‌టీ 2.0 ప్రారంభించాం. ఎన్ఆర్ఐలకు ఎటువంటి సమస్యలున్నా అది మీకు అండగా ఉంటుంది. పహల్గాం దాడిలో ఉగ్రవాదులు భారత్ భూభాగంలో వచ్చినపుడు మొద టిసారి దేశప్రధాని ఉగ్రవాదుల క్యాంప్‌పై మెరుపుదాడులు చేయించారు. ఆ దాడుల్లో మన రాష్ట్రానికి చెందిన మురళీనాయక్ వీర మరణం పొందారు. చనిపోవడానికి ముందు ఏదైనా అయితే దేశం నా వెనుక ఉంటుందని ఆయన చెప్పారు. అటువంటి జవానుకు మనమంతా నివాళులర్పించాలని విజ్ఞప్తిచేశారు.
















## సింగపూర్‌లో
# తెలుగు వెలుగు

ఐదురోజుల పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబుతో కలిసి సింగపూర్ వెళ్లిన నారా లోకేష్‌కు అక్కడి తెలుగువారు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారితో కలిసి ఫొటోలు దిగారు.




















# తెలుగు డయాస్పోరాకు అనూహ్య స్పందన

## ఐదు దేశాల నుంచి తెలుగువారు - పెద్దఎత్తున పాల్గొన్న ఎన్ఆర్ఐలు - చంద్రబాబు రాక ముందే ప్రాంగణం ఫుల్








సింగపూర్: తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, నారాయణ, భరత్, ఏపీఎన్ఆర్టీ చైర్మన్, ప్రభుత్వ సలహాదారు వేమూరి రవి, పెద్దఎత్తున తెలుగువారు, ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చింది. సింగపూర్ సహా మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ సమీపంలోని ఐదు దేశాల నుంచి పెద్దసంఖ్యలో తెలుగు ప్రజలు, ఎన్ఆర్ఐలు వచ్చారు. సీఎం చంద్రబాబు రాకకు ముందే తెలుగువారితో ఆడిటోరియం నిండిపోయింది. మొత్తం 1500 సీటింగ్‌తో కూడిన ఒన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణం నిండటంతో అనుబంధంగా ఉన్న ఆడి టోరియంలోకి సభికులను తరలించారు. ఐదు గంటల పాటు అత్యంత ఉత్సాహభరితంగా కార్యక్రమం సాగింది. భార్యాపిల్లలు, స్నేహితులతో ఎన్ఆర్ఐలు కలిసి వచ్చారు. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 29 కార్యక్రమాల్లో చంద్రబాబు పాల్గొనను న్నారు. కార్యక్రమం అనంతరం దాదాపు 2,500 మందితో సీబీఎన్ ఫొటో సెషన్ జరిగింది. రెండున్నర గంటలపాటు ఓపిగ్గా నిలబడి ప్రతిఒక్కరినీ ఆప్యా యంగా పలకరించి ఫొటోలు దిగారు. సీఎంతో మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు పంచుకున్నారు. వేదికపైనే ఉండి ప్రతి కుటుంబం ఫొటోలు దిగేలా మంత్రి నారా లోకేష్ పర్యవేక్షించారు. పిల్లలతో తెలుగు డయాస్పోరాకు హాజరైన మహిళలను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.

**తొలిరోజు పర్యటన ఇలా ...**

ఉదయం 11:00 నుంచి 11:30 గంటల వరకు భారత హైకమిషనర్ శిల్పక్ అంబులేతో షాంగ్రీ-లా హోటల్ వాలీ వింగ్‌లో సమావేశమయ్యారు. 11:30 నుంచి 12:00 గంటల వరకు సుర్బా జురాంగ్ సంస్థ ప్రతినిధులు చెర్ ఎక్‌లో, రిక్ యియో, జిగ్నేష్ పట్టానీలతో భేటీ అయ్యారు. మధ్యాహ్నం 12:00 నుంచి 12: 30 గంటలకు ఎవర్‌సెండాయ్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ తన్ శ్రీ డాటో ఏ.కె.నాథన్‌తో పెట్టు బడులపై చర్చించారు. మధ్యాహ్నం 2:00 నుంచి 6:30 గంటల వరకు ఒడబ్ల్యూఐఎస్ ఆడిటోరియంలో తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్ర మంలో పాల్గొన్నారు. సాయంత్రం 7:00 నుంచి 9:00 గంటల మధ్య భారత హైకమిషనర్ నివాసంలో సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, డయాస్పోరా నేతలతో విందులో పాల్గొన్నారు.

# లాజిస్టిక్ హబ్‌గా ఏపీ..పెట్టుబడులతో రండి

**తొలిరోజు చంద్రబాబు వరుస సమావేశాలు**
**గృహ నిర్మాణంపై సుర్బానా జురాంగ్ ఆసక్తి**
**ఫ్యాబ్రికేషన్ ఫ్యాక్టరీకి ఎవర్సెండై ప్రతిపాదన**



సింగపూర్: ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్టు గ్లోబల్ అర్బన్ ఇన్‌ఫ్రా కంపెనీ సుర్బానా జురాంగ్ స్పష్టం చేసింది. సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆ సంస్థ ప్రతినిధి చెర్ ఎక్లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో గృహ నిర్మాణాలను పెద్దఎత్తున చేపట్టేందుకు ముందుకురావాలని సీఎం సుర్బానా సంస్థను ఆహ్వానించారు. ఏపీలో హౌసింగ్ ఫర్ ఆల్ ప్రాజెక్టులో భాగం కావాలని సీఎం సూచిం చారు. సింగపూర్ హౌసింగ్‌లో 83 శాతం ప్రభుత్వమే చేపట్టిందని అధికారులు వివరించారు. హౌసింగ్ ఫర్ ఆల్ విధానంలో భాగంగా ఏపీలో సింగపూర్ మోడల్ హౌసింగ్ అంశంపై చర్చించారు. ఏపీలో, అమరా వతి లో ప్రభుత్వ హౌసింగ్ కార్యక్రమాలపై సుర్బానాతో భాగస్వామ్యం, సహకారంపై ప్రధానంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల ప్రాజెక్టులపై ప్రధా నంగా దృష్టిసారించామని ఆ సంస్థ ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 20 పోర్టులు, 15 ఎయిర్‌పోర్టులు అందుబాటులోకి వస్తున్నాయని.. లాజిస్టిక్ హబ్‌గా ఏపీ తయారవుతుందని తెలిపారు. ఈ ప్రాంతాలను ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లుగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ఆలోచనలను వారి ముందుంచారు.

అమరావతిని భవిష్యత్ నగరంగా మార్చే క్రమంలో ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీగా సుర్బానా జురాంగ్ పనిచేయనుంది. గతంలో రాజధాని అమరావతి కోసం సిద్ధం చేసిన మాస్టర్ ప్లాన్‌ను మరింత మెరుగుపరిచే అంశంపైనా చర్చించారు.

ఏపీలో పెట్టుబడికి ఎవర్సెండై ఆసక్తి

మలేషియాకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ ఎవ ర్సెండై కార్పొరేషన్ భెర్హాద్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ తాన్‌శ్రీ ఏ.కె.నాథన్ ముఖ్యమంత్రితో సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక ఫాబ్రికేషన్ ఫ్యాక్టరీతో పాటు ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పా టు అంశంపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఈ ఫ్యాబ్రికేషన్ ఫ్యాక్టరీని విశాఖ లేదా కృష్ణపట్నంలో ఏర్పా టు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు ఎవర్సెండై చైర్మన్ వివరించారు. దాదాపు 2 లక్షల చదరపు మీటర్ల విస్తీ ర్ణంలో ఈ ఫ్యాబ్రికేషన్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు ఎవర్సెండై ప్రతిపాదించింది. ఈ కొత్త ఫ్యాక్టరీను వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రాంతంలో ఏర్పాటు చేసి దేశమంతటా ఫ్యాబ్రికేషన్ ఉపకరణాల ను రవాణా చేసేందుకు వీలుగా ఎవర్సెండై ఆలోచన చేస్తోంది. ప్రతిపాదిత పెట్టుబడి ద్వారా రాష్ట్రానికి పరిశ్ర మల్లో వృద్ధి, ఉద్యోగావకాశాలు పెద్దఎత్తున వచ్చే అవకా శం ఉంది. అటు అమరావతి రాజధాని నిర్మాణంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లోనూ భాగస్వామ్యం అవుతామని ఎవర్సెండై ఆసక్తిని తెలిపింది. అలాగే రాష్ట్రంలోని ఐఐటీ తిరుపతి, ఐఐఐటీ శ్రీ సిటీ వంటి సంస్థలతో కలిసి స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ ట్రైనింగ్ సెంట ర్ స్థాపనపైనా ఎవర్సెండై చైర్మన్ ముఖ్యమంత్రితో చర్చించారు. గతంలో బుర్జ్ ఖలీఫా, పెట్రోనాస్ టవర్ సహా చెన్నైలోని డీఎల్ఎఫ్ డౌన్‌టౌన్ తారామణి ప్రాజె క్టు, గుజరాత్‌లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ఫ్యాబ్రికేషన్ పనుల్లోనూ పాల్గొన్నట్టు ఎవర్సెండై వివరించింది.

# దార్శనికుడు అబ్దుల్ కలాం

**ఆయన సేవలను గుండెల్లో నిలుపుకుందాం**
**స్మరించుకున్న సీఎం చంద్రబాబు, లోకేష్**



అమరావతి(చైతన్యరథం): భారతరత్న, మాజీ రాష్ట్రపతి, మిస్సై ల్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భం గా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆయన సేవలను స్మరించుకున్నారు. దేశ అణు, శాస్త్రీయ రంగాలకు దిశానిర్దేశం చేసిన మహామనిషి, ప్రజల రాష్ట్రపతి అబ్దు ల్ కలాం మానవతా సేవలను గుండెల్లో నిలుపుకుందాం. యువతకు కలలు కనడం, వాటిని సాకారం చేసుకోవడం నేర్పిన గొప్ప దార్శనికుడు. ఆయన ఆశయాలను సాకారం చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. నారా లోకేష్ సైతం కలాం సేవలను స్మరించుకున్నారు. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా విశ్వ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కలాం శాస్త్రవేత్తగా దేశానికి చేసిన సేవలు ఎంతో అమూల్యమైనవి. శాస్త్ర విజ్ఞానంలో భారత దేశాన్ని ప్రపంచపటంలో నిలిపిన వ్యక్తిగా ఆయన పేరు చిరస్మర ణీయంగా నిలిచిపోతుంది. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మన బాధ్యత. విద్య, శాస్త్రం, అభివృద్ధి రంగాలలో ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ అడుగులు వేయాలని ఆకాంక్షించారు.

# అక్రమ సరోగసీ, పిల్లల అమ్మకం రాకెట్

- 'సృష్టి' కేసులో సంచలన విషయాలు
- వివరాలు వెల్లడించిన నార్త్‌జోన్ డీసీపీ
- 14 రోజులు రిమాండ్ విధించిన కోర్టు
- చంచల్‌గూడ జైలుకు నిందితులు

హైదరాబాద్ (చైతన్యరథం): యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంట ర్‌లో అక్రమ సరోగసీ, పిల్లల అమ్మకపు రాకెట్‌ను ఛేదించామని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఇందుకు సంబం ధించిన వివరాలను ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఒక జంట 2024 ఆగస్టులో సంతాన సాఫల్యం కోసం యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను సంప్రదించారని వెల్లడించారు. డాక్టర్ నమ్రత వారికి సరోగసీ చేయించుకోవాలని సూచించారని తెలిపా రు. ఆ క్లినిక్ ద్వారా సరోగసీ తల్లిని ఏర్పాటు చేస్తామని దంప తులను నమ్మించారు. 2025 జూన్‌లో సరోగసీ తల్లికి విశాఖప ట్నంలో అబ్బాయి పుట్టాడని, డెలివరీ ఛార్జీలు చెల్లించి బిడ్డను తీసుకెళ్లాలని దంపతులకు సమాచారం అందించారని చెప్పుకొచ్చా రు. బిడ్డను నమ్రత అప్పగించి తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి, తప్పుడు డీఎన్ఏ సృష్టించారని తెలిపారు. ఆ తర్వాత భార్యభర్తల వీర్యం, అండంతో బిడ్డ వారికి పుట్టినట్లుగా నమ్మించా రని తెలిపారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఆ జంట నుంచి మొత్తం రూ.35 లక్షలకు పైగా వసూలు చేసిందని వెల్లడించారు. తర్వాత ఆ జంట డీఎన్ఏ పరీక్ష చేయించుకోగా బిడ్డ డీఎన్ఏ వారికి అసలు సరిపోలేదని తేలిందని పేర్కొన్నారు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు. డాక్టర్ నమ్రత పెద్దఎత్తున అక్రమ సరోగసీ, సంతాన సాఫల్య ట్రీట్‌మెంట్ నిర్వహిస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని వివరించారు. డాక్టర్ నమ్రత విజయవాడ, సికింద్రాబా ద్, విశాఖపట్నం, కొండాపూర్‌లలో యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లను నడుపుతోందని డీసీపీ చెప్పుకొచ్చారు. ఈ నవజాత శిశువులను సరోగసీ ద్వారా జన్మించినట్లుగా క్లయింట్లను నమ్మిం చి సొంత పిల్లలని భావించేలా చేసిందని వెల్లడించారు. ఈ కేసులో అసలు బిడ్డ తల్లిదండ్రులు అసోం నివాసులని, హైదరాబాద్‌లో వారు నివసిస్తున్నారని వెల్లడించారు. విశాఖపట్నంలో డెలివరీకి డాక్టర్ నమ్రత ప్లాన్ చేశారని.. బిడ్డను తీసుకున్న తర్వాత వారికి స్వల్ప మొత్తాన్ని చెల్లించి వారిని హైదరాబాద్‌కు పంపారని తెలిపా రు. పిల్లలను అమ్మినందుకు, అసలు తల్లిదండ్రులను కూడా పట్టుకుని అరెస్టు చేశామని తెలిపారు. ప్రస్తుతం సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ని సీజ్ చేశామని.. లైసెన్స్ లేకుండా ఐవీఎఫ్ చికిత్సలు చేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ కేసులో ముఖ్య నిందితులు ఎనిమిది మందిని అరెస్ట్ చేశామని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

### చంచల్‌గూడ జైలుకు నిందితులు

సృష్టి ఫెర్టిలిటీ కేసులో అరెస్టయిన నిందితులకు మారేడుపల్లి కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. నిందితులను సికింద్రాబాద్ గోపాలపురం స్టేషన్ పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసులో ఏ1గా డాక్టర్ నమ్రత ఉన్నారు.

# పోర్టులు, నగరాలు, క్రీడల అభివృద్ధే అజెండా

- నేడు సింగపూర్ రెండోరోజు చంద్రబాబు పర్యటన
- ఎయిర్‌బస్, హనీవెల్, ఎవర్వోల్ట్‌లతో సమావేశాలు
- సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షోలో ప్రసంగం

సింగపూర్: ఐదు రోజుల పర్యటన కోసం సింగపూర్ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం రెండోరోజు పర్యటనలో సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సహా.. పలు సంస్థల అధిపతులతో సమావేశం కానున్నారు. నగరాల అభివృద్ధి, క్రీడలు, పోర్ట్ ఆధారిత పరిశ్రమలపై వారితో చర్చిస్తారు. భారత కాలమాన ప్రకారం ఉదయం 7 గంటలకు ట్రెజరీ బిల్డింగ్‌లో సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ టాన్ సీ లెంగ్‌తో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ, పారిశ్రామిక సహకారంపై చర్చిస్తారు. ఉదయం 8.30 గంటలకు ఎయిర్‌బస్ సంస్థ ప్రతినిధులు కృతీవాస్, వేంకట్ కట్నూరితో.. ఉదయం 9 గంటలకు హనీవెల్ సంస్థ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు జరిగే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 'నైపుణ్యాల నుంచి సామర్థ్యాల వైపు మరలడం, కార్మిక శక్తిని వేగవంతం చేయడం అనే అంశంపై చర్చిస్తారు. ఇందులో నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సిం గపూర్, నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్శిటీ, సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్శిటీ, సింగపూర్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ డిజైన్ విద్యార్థులు పాల్గొంటారు. 11గంటలకు ఎవర్వోల్ట్ చైర్మన్ మిస్టర్ సైమన్ టాన్‌తో సమావేశం అవుతారు.

### అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

ఉదయం 11.30కు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శిస్తా రు. ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధి ప్రణాళికలు అనుసంధానించే అంశంపై దృష్టి పెడతారు. మధ్యాహ్నం 1 గంటకు టుయాస్ పోర్ట్ సైట్‌లో పర్యటిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో పోర్ట్ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధి, స్మార్ట్ లాజిస్టిక్స్, భారీగా తయారీ, ఎగుమతి మౌలిక సదుపాయాలపై పీఎస్ఏ సీఈవో విన్సెంట్ ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక చర్చలో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటలకు ఆంధ్రప్రదేశ్ – సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్‌షోకు హాజరవుతారు. సింగపూర్, అంతర్జాతీయ పెట్టుబడిదారుల సమక్షంలో రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సాయంత్రం 6 గంటలకు అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీతో ప్రత్యేక సమావేశం జరగనుంది. రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధి, పెట్టుబడులపై ఇరువురు చర్చిస్తారు.

# ఏపీకి మరో భారీ పరిశ్రమ

- ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌కు అనుమతులు
- జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం
- వచ్చే జనవరికి పనులు ప్రారంభించాలని నిర్దేశం



అమరావతి(చైతన్యరథం): కడప జిల్లా సున్నపురాళ్లపల్లెలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జేఎస్ డబ్ల్యూ ఏపీ స్టీల్ లిమిటెడ్ ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.4,500 కోట్ల పెట్టుబడితో మొదటిదశ, రూ.16350 కోట్లతో రెండో దశ పనులు చేపట్టే ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమో దించింది. జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ లిమిటెడ్‌కు ప్రోత్సాహకాలిస్తూ, ప్యాకేజీని విస్తరిస్తూ ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విద్యుత్, నీటి కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పన చర్యలకు ఆమోదించింది. సున్నపు రాళ్లపల్లె పరిధిలో ఎకరా రూ.5 లక్షల చొప్పున 1100 ఎకరాల భూములను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. జనవరి 2026 నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు ప్రారంభించాలని నిర్దేశించింది. ఏప్రిల్ 2029 నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించాలని దిశా నిర్దేశం చేసింది. జనవరి 2031 నాటికి స్టీల్ ప్లాంట్ రెండో దశ పనులు ప్రారంభిస్తామని ప్రతిపాదనల్లో తెలిపింది జేఎస్‌డబ్ల్యూ ఏపీ స్టీల్ లిమిటెడ్ సంస్థ. ఏప్రిల్ 2034 నాటికి స్టీల్ ప్లాంట్ రెండో దశ పనులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభిస్తామని జేఎస్ డబ్ల్యూ సంస్థ ప్రతిపాదించింది. ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఇచ్చిన ప్రతిపాదలనలను ఆమోదిస్తూ ఆదేశాలిచ్చింది ఏపీ ప్రభుత్వం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సంస్థకు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు ఇవ్వాలని తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్, జలవనరులు, పరిశ్రమలు, రెవెన్యూ, ఆర్థిక శాఖ అధికారులను ప్రభుత్వం ఆదే శించింది. ఏపీఐఐసీ వీసీ అండ్ చైర్మన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ కు ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పరిశ్రమలు వాణిజ్య శాఖ కార్యదర్శి వై.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 22 మంది డాక్టర్లు, నర్సులపై విచారణ

- క్రమశిక్షణా చర్యలకు మంత్రి సత్యకుమార్ ఆదేశం
- 2020లో అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో నిర్వాకాలు
- ఇన్‌పేషెంట్లపై తప్పుడు లెక్కలు, మందులలో లోపాలు
- గత ప్రభుత్వ అవినీతికి అద్దంపట్టిన ఏసీబీ నివేదిక




అమరావతి(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాసుపత్రుల్లో అక్రమాలు, వైద్యసేవల నాణ్యత లోపించడం పై అప్పట్లో పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. కూటమి అధికారంలోకి రాగా వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ పరిస్థితిని మార్చడానికి గత ఏడాది కాలంగా తరచుగా సమీక్షలు నిర్వహిస్తుండడంతో కొంతమేర మార్పు కనిపించింది. ఇదిలా ఉంటే గత ప్రభుత్వంలో అనకాపల్లిలోని ఎన్టీఆర్ ఆసుపత్రిలో పలు అక్రమాలకు పాల్పడిన 22 మంది వైద్యులు, నర్సులపై శీఘ్రగతిన విచారణ చేయాలని మంత్రి ఆదేశించారు. వివరాలను పరిశీలిస్తే అనకాపల్లి ఆసుపత్రిలో పలు అక్రమాలు జరుగుతున్నాయన్న విశ్వ సనీయ సమాచారంతో 2020 ఫిబ్రవరిలో ఏసీబీ ఆకస్మిక తనిఖీ చేపట్టి పలు అక్రమాలపై నివేదిక సమర్పించింది. ఈ నివేదిక మేర కు క్రమశిక్షణా చర్యలు చేపట్టేందుకు అప్పటి డీసీహెచ్ఎస్(డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్), మరో తొమ్మిది మంది వైద్యులు, 12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులపై శీఘ్రగతిన విచారణ చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.

### అక్రమాలు, వైఫల్యాలు

లైసెన్స్ లేకుండా క్యాంటీన్ నిర్వహణ, భోజనం అందించాల్సిన రోగుల వివరాలు తెలపకపోవడం, ఆహార సరఫరా నాణ్యతపై నిర్లక్ష్యం, నియమాలకు భిన్నంగా సివిల్ పనులు కట్టబెట్టడం, వైద్యులు, ఇతర సిబ్బంది హాజరును నియంత్రించకపోవడం, సరైన పర్యవేక్షణ చేయడంలో పూర్తిగా విఫలమైన అప్పటి డీసీహెచ్ఎస్ పై మేజర్ పెనాల్టీ విధించేందుకు విచారణ చేపట్టాలని ఏసీబీ అధి కారులు ఈ ఏడాది జూన్‌లో ఇచ్చిన తమ నివేదికలో సూచించా రు. ఈ విషయాల్లో నిర్లక్ష్యం వహించడంతో పాటు విధుల నిర్వహణలో వైఫల్యం చెందిన మరో 9 మంది వైద్యులపై కూడా క్రమ శిక్షణా చర్యలు చేపట్టాలని ఏసీబీ సిఫారసు చేసింది. 12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులపై కూడా క్రమశిక్షణా చర్యలు చేప ట్టాలని ఏసీబీ కోరింది. ఇన్‌పేషెంట్లను ఎక్కువగా చూపడంతో పాటు, రోగులకిచ్చే భోజనం నాణ్యతపై నిర్లక్ష్యం, డైట్ చార్ట్‌ను ప్రదర్శించకపోవడం, మందుల సరఫరా వినియోగం వివరాలు సరిగా చూపకపోవడం, తమ విధులను సరిగా నిర్వహించక పోవ డం వంటి లోపాల కారణంగా వీరిపై చర్యలు చేపట్టాలని తమ నివేదికలో సూచించారు. ఆ నివేదిక మేరకు క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో పాటు రూ.74,000 మేరకు వాహన ఇంధనం వినియోగంలో తప్పుడు లెక్కలు చూపిన డ్రైవరు, డ్రెస్సింగ్ పనులు చేసిన కాంట్రాక్టు శానిటేషన్ వర్కర్‌పై కూడా తగు క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

### కూటమి ఏడాది పాలనలో మార్పులు

మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సత్యకుమార్ యాదవ్ ఆసుపత్రు లలో మార్పు కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. వైద్య సిబ్బంది హాజరు, రోజువారీ ఓపీ సేవల నిర్వహణ, అవినీతిని అరికట్ట డానికి చేపట్టాల్సిన చర్యలపై రోజూ సమీక్షలు నిర్వహిస్తూ ఉన్నతా ధికారులకు తగు ఆదేశాలిస్తున్నారు. ఫలితంగా వైద్యుల హాజరు, వివిధ సేవల నిర్వహణ, డయాగ్నోస్టిక్ పరీక్షలు, పడకల వినియో గం వంటి విషయాల్లో స్పష్టమైన మార్పు కన్పించింది. క్షేత్ర స్థాయి లో వివిధ ఆరోగ్య పథకాల అమలు, వైద్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణ వంటి విషయాల్లో జిల్లా స్థాయి అధికారులైన డీఎంహె చ్వోలు, డీసీహెచ్ఎస్ అధికారులనే బాధ్యులను చేస్తామని, నిర్లక్ష్యం చేసేవారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గతేడాదిలో పనితీరు ఆధారంగా పలువురు జిల్లా స్థాయి వైద్యాధికారుల నియా మకాలు చేశారు. సరిగా పనిచేయని వారిని తొలగించి స్పష్టమైన సందేశాన్నిచ్చారు. అక్రమాల్ని అరికట్టే దిశగా ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సూపరింటెండెంట్లు, అకౌంటెంట్లు వంటి వారిని వేరే కార్యాల యాలకు బదిలీలు చేశారు. ఉన్నత స్థాయిలో పలు ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లను కూడా ప్రతిభ ఆధారంగా మార్చడం, నియమించడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలోని పరిస్థితిని వెల్లడిస్తూ ఏసీబీ ఇచ్చిన నివేదిక నేపథ్యం లో ప్రభుత్వాసుపత్రుల్లో మార్పు తెచ్చేందుకు మరింత పటిష్టమైన చర్యల్ని చేపట్టాలని ఆదేశించారు.

# ఎవరిపైనా అక్రమ కేసులు పెట్టడం లేదు

## 2029 నాటికి పాయకరావుపేటలో స్టీల్‌ప్లాంట్ - హోంమంత్రి వంగలపూడి అనిత

పాయకరావుపేట(అనకాపల్లి జిల్లా): రాష్ట్రంలో ఎవరిపైనా అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం లేదని హోంమంత్రి వంగ లపూడి అనిత పేర్కొన్నారు. ఆదివారం పాయకరావుపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల కమిటీ చైర్మన్‌ల ప్రమాణ స్వీకారంలో ఆమె పాల్గొన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు వస్తున్నాయని స్పష్టం చేశారు. పనిచేసిన కార్యకర్తకు ఖచ్చితంగా గుర్తింపు ఉం టుందని ఉద్ఘాటించారు. ఒకప్పుడు వ్యవసాయం అంటే రైతులకు కష్టంగా ఉండేదని.. ఇప్పుడు తాము రైతులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. అతి తక్కువ వడ్డీలతో రుణాలు, విత్తనా లు, ఎరువులు కూడా రైతులకు పంపిణీ చేస్తున్నామని వివరించా రు.



ఆర్గానిక్ వ్యవసాయం చేసే రైతుల సంఖ్య కూడా పెరుగుతోందని వెల్లడించారు. రాజకీయాల్లో యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో చేపడుతున్న సంక్షే మ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. 2029 నాటికి పాయకరావుపేటలో స్టీల్ ప్లాంట్ అందుబాటులోకి వస్తోందని.. పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు పెట్టుబడుల కోసం సింగపూర్ వెళ్లారని..రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం ఎంతో కష్టపడుతున్నారని ఉద్ఘాటించారు. చంద్రబాబు ఏపీలో పర్యటించినప్పుడు పరదాలు కట్టడం లేదని.. కూటమి పాలనలో ప్రజలు ప్రశాంతం గా జీవిస్తున్నామని చెబుతున్నారని పేర్కొన్నారు.

# ఐఐటీలో సీటొస్తే ప్రోత్సాహకం

## మంత్రి కొలుసు పార్థసారథి ప్రకటన - విద్యార్థుల సమస్యలపైనా ప్రత్యేక దృష్టి



అమరావతి (చైతన్యరథం): గృహ నిర్మాణ, సమాచార పౌరసంబం ధాల మంత్రి కొలుసు పార్థసారథి మరోసారి విద్యార్థులపై తన మక్కువను చాటుకున్నారు. ఈ ఏడాది నుంచి ఐఐటీల్లో సీట్లు పొం దిన విద్యార్థులకు తన సొంత డబ్బును ప్రోత్సాహకంగా అందించి మంచి చదువులు చదివేలా స్ఫూర్తిని కలిగించాలని భావించారు. అందులో భాగంగా దేశంలో ఏ ఐఐటీలో అయినా సీటు సాధించి న విద్యార్థులకు తన సొంత నిధులను ప్రోత్సాహకంగా అందిస్తా నని ప్రకటించారు. ప్రతిఒక్కరికీ ఈ అవకాశం కల్పిస్తామని చెప్పా రు. ఎస్టీ విద్యార్థులకు రూ. 1,00,000, ఎస్సీలకు రూ. 75,000, బీసీలకు రూ. 50,000, ఓసీ విద్యార్థులకు రూ. 25,000 తన సొంత డబ్బు ఇస్తానని ప్రకటించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి కన్నవారికి దేశానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని తన వంతుగా ఈ కార్యక్రమం చేపట్టిన ట్లు తెలిపారు. యువత ప్రత్యేకించి విద్యార్థులు తమ సమస్యలు తెలియజేస్తే వెనువెంటనే అది పరిష్కారం అయ్యే దాకా పర్యవేక్షి స్తారు. అంత శ్రద్ధ పెట్టడం వల్లే ప్రస్తుతం నూజివీడు ఐఐఐటీ సమస్యల నుంచి బయట పడడమే కాదు అద్భుతంగా పనిచేస్తుం ది. ఈ సంవత్సరం అందులో చేరడానికి విద్యార్థులు భారీ సంఖ్యలో ఆసక్తి చూపారు.

# జయంతి ఎక్స్‌ప్రెస్ రైల్లో పొగలు

అన్నమయ్య జిల్లా(చైతన్యరథం): కన్యాకుమారి, పూణెల మధ్య నడిచే జయంతి ఎక్స్‌ప్రెస్‌లో అకస్మాత్తుగా పొగలు రావడం కలకలానికి దారితీసింది. పొగలు కమ్ముకోవడం చూసి ప్రయాణికులు ఏం జరుగుతోందో అర్థం కాక తీవ్ర భయాం దోళనలకు గురయ్యారు. అన్నమయ్య జిల్లా నందలూరు వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ఏసీ బోగీ కింద భాగం నుంచి పొగలు రావడాన్ని గమనించిన కొందరు ప్రయాణికులు వెంటనే అప్రమత్తమై గార్డుకు సమాచారం అందించారు. దీంతో సిబ్బంది రైలును నందలూరు వద్ద నిలిపివేశారు. అనంతరం బోగీని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రైలు బ్రేకుల వద్ద నుంచి పొగలు వచ్చి నట్టు గుర్తించారు. మరమ్మతుల తరువాత రైలు గమ్యస్థానానికి బయలుదేరింది.

### తిరుమలకు కృష్ణా జలాలు

# భక్తుల దాహార్తి తీరుస్తాం

## - మంత్రి నిమ్మల రామానాయుడు



తిరుపతి (చైతన్యరథం): జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుటుంబ సభ్యులతో కలసి అలిపిరి మెట్ల మార్గం ద్వారా నడుచు కుంటూ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తిరుమల ఆధ్యాత్మికతను, పవిత్రతను కాపాడేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దైవ దర్శనానికి వచ్చే లక్షలాది భక్తులకు, అన్నదానంతో పాటు, ఇతర అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరుమలకు పూర్వ వైభవం వచ్చిందని ప్రజలు చెబుతున్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి అయి యువతకు లక్షలాది ఉద్యోగాలు, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నాను. 25 ఏళ్ల చరిత్రలో మొదటిసారి జూలైలో శ్రీశైలం నుంచి కృష్ణా జలాలు విడుదల చేశాం. హంద్రీనీవా ద్వారా 3850 క్యూసెక్కుల కృష్ణా జలాలను అడివిపల్లి రిజర్వాయర్ నింపి నీవా కాలువ ద్వారా భవిష్యత్‌లో తిరుపతికి తాగు, పారిశ్రామిక అవసరాలకు అందిస్తామని తెలిపారు. శ్రీశైలం మల్లన్న చెంత నుంచి కృష్ణా జలాలను తీసుకొచ్చి బాలాజీ రిజర్వాయర్లను అన్నింటిని నింపి తిరుమలకు వచ్చే భక్తులకు తాగునీటి కొరత లేకుండా గోవిందుని చెంతకు తరలిస్తామని తెలిపారు.

# శ్రీవారి సేవలో సీఎస్ కె.విజయానంద్



తిరుమల: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ దంపతు లు ఆదివారం ఉదయం తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శిం చుకున్నారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మం డపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి ప్రధాన కార్యదర్శికి శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# త్వరలో వ్యవసాయ యంత్ర సర్వే

**రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయిలో ప్రారంభం**
**ఆగస్టు 31 నాటికి పూర్తి చేసేలా చర్యలు**
**వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు**
**వ్యవసాయ డిజిటల్ పథకంగా అభివర్ణన**

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ వ్యవసాయ యంత్రాల సమగ్ర సర్వేను త్వరలో ప్రారంభం కానున్నట్లు వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు తెలిపారు. ఆగస్టు 31వ తేదీలోపు సర్వేను పూర్తిచేయాల్సిందిగా వ్యవసాయ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ సర్వేను రైతు సేవా కేంద్రాల వ్యవసాయ సహాయకులు నిర్వహించనున్నారు. రైతులు, సంస్థలు, ఎఫ్‌పీవోలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ సంస్థల వద్ద ఉన్న యంత్రాలపై సర్వే చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సర్వే ద్వారా పంట విస్తీర్ణం, పంట కాలం ఆధారంగా గ్రామ స్థాయిలో అవసరమయ్యే వ్యవసాయ యంత్రాల లభ్యతను అంచనా వేస్తామని తెలిపారు. గ్రామ అవసరాల ఆధారంగా ప్రత్యేక బడ్జెట్ ప్రణాళికలు రూపొందించేందుకు దోహదం చేస్తుందని చెప్పారు. ఈ సర్వేలో యంత్రాల యజమాన్యం, వినియోగం, వాటి వాడకపు పరిస్థితి వంటి వివరాలు సేకరించనున్నట్లు వివరించారు. ఇవి వాస్సర్ లాబ్స్ రూపొందించిన ఏపీఎయిమ్స్ 2.0 వెర్షన్‌లోని వ్యవసాయ సమాచార యాజమాన్య వ్యవస్థలోకి డిజిటల్ రూపంలో అనుసంధానించబడతాయని చెప్పారు. దీని ద్వారా యంత్రాల ప్రణాళిక, పర్యవేక్షణ, బడ్జెట్ కేటా యింపులలో నాణ్యతకు సాధ్యమవుతుంది.

### సర్వేలో ముఖ్య అంశాలు

వ్యక్తిగత, సంస్థాగత, రైతు సేవా కేంద్రాల స్థాయిలో యంత్రాల వివరాలను డిజిటల్ జాబితా తయారు చేస్తారు. పంట సీజన్, వ్యవసాయ వాతావరణ పరిస్థితుల ప్రకారం యంత్రాల అవసరాన్ని గుర్తించటం, అందుబాటులో ఉన్న పరికరాలను బేరీజు చేస్తూ విశ్లేషణ చేస్తారు. కస్టమ్ హైరింగ్ సెంటర్లకు డేటాను అనుసంధానం చేస్తారు. నిరుపయోగంగా ఉన్న లేదా తక్కువగా వినియోగించే యంత్రాలను గుర్తించి వాటిని పునర్వినియోగానికి వాడేలా చర్యలు చేపడతారు. రాయితీపై యంత్రాల సరఫరా వంటి పాలసీ రూప కల్పనకు చర్యలు తీసుకుంటారు. వ్యవసాయ యాంత్రీకరణ సబ్‌మిషన్ పథకం, పీఎం-కిసాన్ వంటి కేంద్ర పథకాలతో అనుసంధానం చేస్తారు. నేల తయారీ, నీటి నిర్వహణ (డ్రిప్, స్ప్రింక్లర్), పిచికారి పరికరాలు, కోత, కోత అనంతర పరికరాలు తదితర వివరాలను సేకరణ చేపట్టడం జరుగుతుంది. సీహెచ్‌సీ ప్లాట్‌ఫారంతో ఈ





సర్వే సమాచారాన్ని అనుసంధానం చేసి రైతులు యంత్రాలను యూబర్ తరహా విధానంలో బుక్ చేసుకునే విధానాన్ని అమలు చేయడంపై దృష్టి కేంద్రీకరించామని తెలిపారు.

### భవిష్యత్ ప్రణాళికలు

ఎఫ్‌ఎంఐఎస్ సర్వే డేటాను కృతిమ మేధస్సు ఆధారిత పంట సలహా వ్యవస్థలతో అనుసంధానం చేస్తారు. సీహెచ్‌సీ సేవలకు నిజ సమయ బుకింగ్, చెల్లింపు ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయటానికి దోహదపడుతుంది. డ్రోన్ ఆధారిత స్ప్రేయింగ్ యంత్రాల విస్తర ణకు ఉపయోగపడుతుంది. చివరిగా డిల్లీరావు మాట్లాడుతూ వ్యవసాయ యంత్రాల సర్వేను భవిష్యత్తు అవసరాల దృష్టితో రూపొం దించిన వ్యవసాయ డిజిటల్ పథకంగా పేర్కొన్నారు. ఇది సమర్థవంతమైన వనరుల వినియోగం, ఆధునిక యంత్రాల ప్రవేశం ద్వారా రైతులకు ఉపయోగపడే కీలక అడుగు అని అభివర్ణించారు. జిల్లా వ్యవసాయ అధికారులు ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా ఆగస్టు 31 నాటికి పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.

# సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వడ్డివాడ వద్ద గరీబుల గెడ్డ నుంచి సాగునీరు విడుదల



సంతబొమ్మాళి, (చైతన్యరథం): సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు వంటివని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం సంతబొమ్మాళి మండలం వడ్డి వాడ, జొన్నలపాడు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. జొన్నలపాడు గ్రామ దేవత గుడి నుంచి స్మశాన వాటికకు అంచనా వ్యయం రూ.29 లక్షలు కాగా అందులో రూ.18 లక్షలతో సిమెంట్ రోడ్లు , కాలువల నిర్మాణానికి, రూ .20 లక్షలతో నిర్మించిన అంతర్గత రోడ్లు,కాలువలు, ఎంపీపీ స్కూల్ నుండి బూర్ల కొండ వరకు రూ.73 లక్షలతో నిర్మించిన రోడ్లు, కాలువలను, వడ్డివాడ గరీబుల గడ్డపై గల క్రాస్ రెగ్యులేటరీ మరమ్మతులు, కాకరాపల్లి ఆధునీకరణ పనులను ప్రారంభించారు. వడ్డివాడ గ్రామంలో వాటర్ ట్యాంక్ నుండి రైస్ మిల్లు వరకూ రూ.25 లక్షలతో, జొన్నలపాడు గ్రామంలో అంచనా వ్యయం రూ.100 లక్షలతో, రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి అడుగు ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. వడ్డివాడ, జొన్నలపాడు గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని, ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని వివరించారు. ఇటువంటి పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిరంతరాయంగా శ్రమిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తూ ఆర్థిక వ్యవస్థను తిరిగి పట్టాలెక్కిస్తున్నారన్నారన్నారు. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ దిశగా ఆలోచన చేస్తూ మరోవైపు పరిశ్రమలు నెలకొల్పి, నూతన పెట్టుబడులను తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్‌లో భాగంగా మహిళలకు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్‌లు, తల్లికి వందనం పథకాల ద్వారా తల్లులకు నగదును బదిలీ చేసి ప్రజల మన్నన పొందామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలవుతుందని, త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ నగదు పడతాయని తెలిపారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న భవిష్యత్ తరాల కోసం ముఖ్యమంత్రి అభివృద్ధి బాటలు వేస్తున్నారన్నారు. పి4 కార్యక్రమంతో పేదలు ఆర్థిక సాధికారత సాధించే విధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పీఏసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వరప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# సంక్షేమాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి సంధ్యారాణి వెల్లడి

విజయనగరం, (చైతన్యరథం): జిల్లాలోని మెంటాడ మండలంలోని జీవల పల్లె జక్కువ గ్రామంలో రెండు ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాల్లో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. మెంటాడ, జక్కువ పీఏసీఎస్‌ల కొత్త పాలకవర్గ సభ్యులు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. మెంటాడ పీఏసీఎస్ చైర్మన్‌గా గొర్లి ముసలి నాయుడు బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లుగా రెడ్డి ఆదినారాయణ, మణిపురి రామచంద్రుడు ప్రమాణం చేశారు. జక్కువ పీఏసీఎస్ చైర్మన్‌గా ఆర్నేపల్లి సత్యం బాధ్యతలు చేపట్టగా, డైరెక్టర్లుగా కుంచాడ వెంకటరమణ, బాయి వెంకట్రావు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రిగుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సహకార బ్యాంకులు కీలకంగా మారాలనీ, నూతన బోర్డు సభ్యులు రైతుల అవసరాలను గుర్తించి, ఆర్థికంగా నిలబడే విధంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు. ఇంతకుముందు “ఇంటింటికి తెలుగుదేశం, సుపరిపాలనలో తొలి అడుగు 4.1” కార్యక్రమంలో భాగంగా మంత్రి జక్కువ గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు. గ్రామస్తులు పూల దండలు, పసుపు కుంకుమలతో, హారతులతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ప్రజలతో మాట్లాడుతూఅభివృద్ధి, సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ప్రతి గ్రామాన్ని పురోగమింపజేసేందుకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర జన బాంధవుడు చంద్రబాబు

### కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ విప్ గణబాబు

విశాఖపట్టణం, (చైతన్యరథం): ఉత్తరాంధ్ర జిల్లాపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చూపిస్తున్న ఆదరణకు అనేక తార్కాణాలున్నాయని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రమాజీ మంత్రి టీడీపీ సీనియర్ నాయకుడు అశోక్ గజపతి రాజుకు గవర్నర్‌గా ప్రాధాన్యత ఇవ్వడం ఆనందదాయకరమని అని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి కూడా ఎంతగానో సహకరిస్తున్న చంద్రబాబు నాయుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో, కేంద్రంలో అశోక్ గజపతి రాజుకు సముచిత స్థానం కల్పించడం ఉత్తరాంధ్ర నేతలకు సీఎం చంద్రబాబు కల్పిస్తున్న ప్రధాన్యతకు నిదర్శనమన్నారు. విశాఖలో ఒక ఎలివేటెడ్ మెట్రో కారిడార్ నిర్మించడం మన ప్రాంతానికి ఆయన ఇచ్చే ప్రాధాన్యత ఎంతో గుర్తు చేస్తోందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం అవుతోందనే అపోహ నుండి, ప్రధాన మంత్రితో మాట్లాడి దానికి నిధులు కేటాయించి ఉత్పత్తి సామార్థ్యం పెంపొందించిన ఘనత ముఖ్యమంత్రికి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సంపద సృష్టించాలనే సదుద్దేశ్యంతో ఆ ఇబ్బందులను అధిగమించడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఒకప్పుడు ఒకటో తేదీకి జీతాలు వచ్చే పరిస్థితి లేదన్నారు. కూటమి ఎడాది పాలన లోనే జీతాలతో పాటు, పేద ప్రజలకు పెన్షన్లు కూడా అందిస్తున్నామని తెలియజేశారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం కూడా బాగా సహకరిస్తోందన్నారు. ఈ ఎడాది అభివృద్ధి పాలనపై ప్రజల తరుపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడీ రమణ, టీడీపీ నాయకులు నరిపిన్ని సత్తిరాజు, బొడ్డేటి విజయ్, మూర్తి పట్నాయక్, తిరుమల రావు, యలమంచిలి ప్రసాద్, నరవ అనూష, పెప్సీ రమణ, శంకణం అరుణ్ కుమార్ పాల్గొన్నారు.





### ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే బగ్గు

నరసన్నపేట, (చైతన్యరథం): పజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఆదివారం కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వచ్చి వినతులను ఎమ్మెల్యేకు అందజేసి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

### ఉత్తరాంధ్రను కాల్చుకుతిన్న కసాయి జగన్

## ఆదరాభిమానాలతో గౌరవించిన సీఎం చంద్రబాబు

పాతపట్నం, (చైతన్యరథం): ఉత్తరాంధ్ర నుంచి టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతి రాజుకు గోవా గవర్నర్‌గా పదవి రావడం, కింజరాపు రామ్మోహన్ నాయుడును కేంద్ర విమానాయాన మంత్రిని చేయడం సామాన్య కుటుంబం నుండి వచ్చిన సాధారణ కార్యకర్త కలిసెట్టి అప్పలనాయుడుకు ప్రాధాన్యతనిచ్చి ఎంపీగా చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పేర్కొన్నారు. గత వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను దోచుకోవడమే తప్ప ఎక్కడ నాయకులకు గౌరవం ఇవ్వలేదన్నారు. ప్రజలను అభివృద్ధిని గాలికొదిలేశారన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలను సైతం ఉత్తరాంధ్ర నుంచి జగన్ రెడ్డి అండ్ ముఠా తరిమేసిందన్నారు. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజుల స్రవంతి పథకానికి తమ కూటమి ప్రభుత్వమే నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం దక్కిందని కొనియాడారు. ఉత్తరాంధ్రాను అభివృద్ధి చేయడంలోనే కాదు ఇక్కడ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడంలో కూడా తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం మరోసారి స్పష్టమైందన్నారు. అశోక్ గజపతి రాజు గారికి గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు ఆలయాలకు వేల ఎకరాలను ధారాదత్తం చేసిన అశోక్ గజపతి రాజును గత వైసీపీ ప్రభుత్వం మానసిక క్షోభకు గురిచేసిందని గుర్తుచేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు తరలివచ్చాయన్నారు. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారు. ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చూపిస్తున్న ఆదరణ అభిమానానికి నిదర్శమని కొనియాడారు. ఈ సమావేశంలో ఎన్డీఏ కూటమి నాయకులు మీడియా మిత్రులు పాల్గొన్నారు.



# జే బ్రాండ్ మద్యం ముఠాను ఉరితీయాలి

## వైసీపీపై విరుచుకుపడిన ఎమ్మెల్యే గోరంట్ల



రాజమండ్రి రూరల్, (చైతన్యరథం): రాష్ట్రంలో గంజాయి..వ్యసనాలకు బానిస అవ్వకుండా మాన్పించే ప్రయత్నం జరుగుతోదని, గంజాయి పంట అనేది లేకుండా చేస్తున్నామని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి పేర్కొన్నారు. దేశం లో ఎక్కడా లేని విధంగ రాష్ట్రంలో 76 లక్షల మందికి ఎన్డీఏ ప్రభుత్వం పెన్షన్ ఇస్తోందన్నారు. ప్రభుత్వం లో అనేక ఆర్థిక లోట్లు ఇబ్బందులు ఉన్నా....ముందుకు వెళు తున్నామన్నారు. ఆగస్టు 15 నుండి ఉచిత బస్ ప్రారంభిస్తున్నామన్నారు. జే..బ్రాండ్ నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన వారికి ఉరి శిక్ష వెయ్యాలన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను గత ప్రభుత్వం మంటగలిపిందన్నారు. గతంలో రాజ్యాంగేతర శక్తుల్లా పని చేశారన్నారు. మీడియాను ఇబ్బంది పెట్టారన్నారు. పజలను భయపెట్టారన్నారు. తనను ఎన్నో సార్లు హౌస్ అరెస్ట్ చేశారన్నారు. మద్యం స్కాంలో తప్పు చేస్తే....జైలుకు పంపకూడదా అని నిలదీశారు. మాజీ సీఎం జగన్ పై మరో 12 కేసులు వస్తున్నాయన్నారు. మీరు ఆట మొదలు పెట్టారు...మేము ముగిస్తాం అని హెచ్చరించారు. కొన్ని ఆస్పత్రులు అడ్డగోలు బిల్లులు వేసి సీఎం రిలీఫ్ ఫండ్ తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని, అలా చేయడం అన్యాయమని, అలాంటి అస్పత్రులకు తగిన గుణపాఠం చెబుతానని హెచ్చరించారు. ఇంటింటికీ కార్యకర్తలు వెళ్తున్నారని, స్పందన బాగుందని వెల్లడించారు. అన్ని రంగాల్లో ప్రక్షాళన జరుగుతుందన్నారు. జగన్‌ను అసెంబ్లీకి రమ్మంటే పారిపోతున్నారని, జీతాలు మాత్రం తీసుకుంటున్నారని విమర్శించారు. జగన్ తప్పులు చేశారు గనుకే...ఆయనకు భయం ఉందన్నారు. ఇంటి చుట్టూ 20 అడుగులు గోడ కట్టుకున్నారన్నారు. మద్యం కేసులో దుబాయ్..హైదరాబాద్ ద్వారా ఏం జరిగిందో అన్నీ త్వరలో బయటపడతాయన్నారు. రాజమండ్రిలో గతంలో ఎమ్మెల్యేలు...కలెక్టర్ కలిసి భూముల విషయంలో అవకతవకలు జరిగాయన్నారు. గతంలో కొన్న భూములు ఏమయ్యాయో అర్థం కావడంలేదన్నారు. చంద్రబాబు తలచుకుంటే అప్పుడే పెద్దిరెడ్డిని పాతాళానికి తొక్కేసే వారన్నారు. మిథున్ రెడ్డి కాకినాడ, రాజమండ్రి జిల్లాలో ఏం చేశారో అందరికీ తెలుసన్నారు. రేషన్ బియ్యంతో లింకులు కూడా ఉన్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మనవడు దండమూడి ఇషాన్, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రూరల్ మండల తెదేపా అధ్యక్షుడు మత్స్యేటి ప్రసాద్, నున్న కృష్ణ, కడియం మండల తెదేపా అధ్యక్షుడు వెలుగుబంటి రఘురాం తదితరులు పాల్గొన్నారు.



చాగల్లు మండలం చాగల్లు గ్రామంలో టీడీపీ నాయకులతో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్లానింగ్, వాణిజ్య పన్నుల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌరవించే గుణమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు


## రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

మునగపాక, (చైతన్యరథం): ఉత్తరాంధ్ర అభివృద్ధికి మాత్రమే కాకుండా అక్కడి నాయకులకు గౌరవం కల్పించడంలోనూ తెలుగుదేశం పార్టీనే ముందుందని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉత్తరాంధ్రకు మంచి రోజులు మళ్లీ వచ్చాయని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ప్రత్యేకంగా చెందిన అశోక్ గజపతిరాజుకు గోవా గవర్నర్ పదవి రావడం, కింజరాపు రామ్మోహన్ నాయుడును కేంద్ర విమానయాన మంత్రిగా ఎంపిక చేయడం, సామాన్య కుటుంబానికి చెందిన కలిశెట్టి అప్పలనాయుడును ఎంపీగా అవకాశం ఇవ్వడం వంటి ఘనతలు టీడీపీకి మాత్రమే చెల్లుతాయన్నారు. అశోక్ గజపతిరాజు ఉత్తరాంధ్రలో విద్యా సంస్థలు, ఆలయాల అభివృద్ధికి వేల ఎకరాల భూములను దానంగా ఇచ్చారని గుర్తు చేస్తూ, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయనను అన్యాయంగా ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. గతంలో నారా లోకేష్ పరిశ్రమల అభివృద్ధికి కృషి చేసినా, జగన్ ప్రభుత్వం వాటిని తొలగించిందని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు రావడం, ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ లాంటి ప్రాజెక్టులు ఉత్తరాంధ్రలో నెలకొనడం గర్వకారణమన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ నాయకత్వం వల్లే సాధ్యమైందని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సాయికృష్ణ తో పాటు మునగపాక మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్, కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్ట్ శ్రీనివాస్, పెంటకోట శ్రీరామమూర్తి పాల్గొన్నారు.



# అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతికి కృషి

## అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం, (చైతన్యరథం): ఉభయ సభల సంయుక్త కమిటీల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటికి చోటు దక్కింది. తాజాగా రాష్ట్ర శాసనసభ, శాసన మండలికి, ఉభయసభలకు సంయుక్త కమిటీలను నియమించారు. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మండలి చైర్మన్ కొయ్యా మోషేన్ రాజు సంయుక్త కమిటీలను, మండలి చైర్మన్ శాసన మండలి కమిటీలను నియమించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించిన వ్యవహారాలను ఈ కమిటీలు పర్యవేక్షించనున్నాయి. ఇందులో మైనార్టీ సంక్షేమ కమిటీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు చోటు దక్కింది. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నాయకుల, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం పని చేసే అవకాశం వచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ నియోజకవర్గంలో మైనార్టీలు అత్యధిక సంఖ్యలో ఉన్నారని వీరికి సాయం చేసేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వీరి కోసం శక్తివంచన లేకుండా వారి కోసం పని చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# ప్రజల ఆరోగ్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యం

టీడీపీ యువ నాయకుడు కేశినేని వెంకట్
కేశినేని ఫౌండేషన్, ఫినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
ఉచిత మెగా కంటి వైద్య శిబిరం
ప్రారంభించిన కేశినేని వెంకట్
శంకర్ కంటి ఆసుపత్రిలో 30 మందికి కంటి ఆపరేషన్లు
కంటి పరీక్షలు చేయించుకున్న 250 మందికి కంటి పరీక్షలు




విజయవాడ, చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా వున్నారు. ప్రజలు చాలామంది కంటి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. అందరికీ కళ్లు ప్రధానం...వాటిని చాలా జాగ్రత్త పరిరక్షించుకోవాలి. ప్రజలందరూ ఆరోగ్యంగా వుంటేనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు టిడిపి యువ నాయకుడు కేశినేని వెంకట్ అన్నారు. పశ్చిమనియోజకవర్గంలోని గణపతిరావురోడ్ గల ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం కేశినేని ఫౌండేషన్, ఫినిక్స్ ఫౌండేషన్ సంయుక్తంగా శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి టిడిపి యువ నాయకుడు కేశినేని వెంకట్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేశినేని వెంకట్ కు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. కేశినేని వెంకట్ ను మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా ముస్లిం సంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. ముందుగా కేశినేని వెంకట్ నాయకులతో కలిసి టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నాయకులతో కలిసి ప్రారంభించారు. అలాగే ఈ శిబిరానికి హాజరైన ప్రజలతో కేశినేని వెంకట్ మాట్లాడి వారు ఇబ్బంది పడుతున్న కంటి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అందరితో పాటు కేశినేని వెంకట్ కూడా ఈ శిబిరంలో కంటి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ ఫీనిక్స్ ఫౌండేషన్, కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైపు శిబిరం ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. ఫినిక్స్ ఫౌండేషన్ చైర్మన్ చుక్కపల్లి రాకేష్ మాట్లాడుతూ ఈ ఐ క్యాంప్ లో 250 మందికి పైగా ప్రజలు పరీక్షలు చేయించుకోగా, వీరిలో 30 మందికి కంటి ఆపరేషన్లు చేయాల్సిన అవసరం వుందన్నారు. ఆ 30 మందికి కేశినేని ఫౌండేషన్, ఫినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పెదకాకాని లోని శంకర్ కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు చేయించటం జరుగుతుందని తెలిపారు. ఈ ఫ్రీ ఐ క్యాంప్ లో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైన వారికి ఉచితంగా ముందులు అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, నియోజకర్గ పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు (చిట్టిబాబు), ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, కార్పొరేటర్ ఉమ్మడి చంటి, డివిజన్ అధ్యక్షులు మధు, జాహీద్, హజీజ్, దుర్గారావు, గంగాధర రెడ్డి, ఈగల సాంబ, జోగేష్, అమరమురళీ, క్లస్టర్ ఇన్ చార్జులు డి ప్రభుదాసు, వివికె నరసింహారావు, సుభాని, ధనేకుల సుబ్బారావు, టిడిపి నాయకులు మైలవరపు కృష్ణ, మైలవరపు దుర్గా రావు, తమీమ్ అన్సార్, గోలి శ్రీనివాస్, ఐటిడిపి స్రవంతి, చైతన్య, దాడి మురళీ, విజయలక్ష్మీ, రామలక్ష్మీ, శాంతి, వరలక్ష్మీ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు కష్టమంతా భావితరాల కోసమే

మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు,

చిలకలూరిపేట, (చైతన్యరథం): చంద్రబాబు నాయకత్వంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమం ప్రజలకు అందుతోందని, తల్లికి వందనం సాయం, పింఛన్ల పంపిణీలో చేతికి ఎముకలేకుండా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటుపడుతోందని మాజీమంత్రి, శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా చిలకలూరిపేట మండలం బొప్పూడి, రాజాపేట, కొత్త రాజాపేట గ్రామాలలో ప్రత్తిపాటి పర్యటించారు. బొప్పూడిలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన అనంతరం... రాజాపేట, కొత్తరాజాపేటలో పర్యటించిన ప్రత్తిపాటి రూ.4లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు ప్రారంభించారు. రాష్ట్ర ప్రగతి.. మీ బిడ్డల భవిష్యత్ కోసం చంద్రబాబు కష్టపడుతున్నారనే వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలని, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం కోసమే ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటన చేపట్టారని ప్రత్తిపాటి చెప్పారు. సుదీర్ఘకాలం ఒకే ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వంతోనే పేదల జీవితాల్లో గొప్ప మార్పువస్తుందని, రాష్ట్రం కూడా అన్నివిధాల అభివృద్ధి చెందుతుందని ప్రత్తిపాటి పునరుద్ఘాటించారు. చంద్రబాబు నాయకత్వంతోనే రాష్ట్రపురోగతి సాధ్యమన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ప్రజలు ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వాలు మారితే నష్టం ప్రజలకు..రాష్ట్రానికేననే నిజం గ్రహించాలన్నారు. గతపాలకులు రోడ్లను పట్టించుకోకుండా గాలికి వదిలేస్తే, కూటమిప్రభుత్వం వచ్చినవెంటనే రోడ్లనిర్మాణం, మరమ్మతులపై దృష్టిపెట్టిందన్నారు.

జగన్ ప్రత్యేకంగా ప్రజల ఆస్తుల్ని కాజేయడానికే ల్యాండ్ టైటిల్



యాక్ట్ అమలు చేశాడని, అలాంటి దుర్మార్గపు చట్టాన్ని అధికారంలోకి వచ్చిన నెలలోనే చంద్రబాబు రద్దుచేశారని ప్రత్తిపాటి చెప్పారు. ఆ చట్టం రద్దుతో ప్రజల ఆస్తులు..భూముల్ని రక్షించిన నాయకుడు చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం జాతీయ రహదారి విస్తరణతో భూములు కోల్పోయిన వారికి తీవ్ర అన్యాయం చేసిందన్న ప్రత్తిపాటి... తాను ఎమ్మెల్యే అయ్యాకే డిజైన్ మార్పించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశానన్నారు. వినాయకుడి గుడి, దర్గా, ఇతర ప్రభుత్వ భవనాలు పడగొట్టకుండానే జాతీయ రహదారి నిర్మాణం అలైన్ మెంట్ మార్పించి, విస్తరణ చేపట్టడం జరిగిందన్నారు. 695 మంది తల్లులకు రూ.90లక్షలకు పైగా తల్లికి వందనం సాయం ప్రభుత్వం అందించిందన్నారు. సంవత్సరానికి రూ.4కోట్ల పింఛన్లు ప్రభుత్వం గ్రామస్తులకు అందిస్తోందన్నారు.

**బొప్పూడి తాగునీటి సమస్య పరిష్కరించాం**

ప్రజలకోసం ఆలోచించే వారికి.. వారిని నిర్లక్ష్యం చేసేవారికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. గత పాలకులు ప్రజల సమస్యలను..వారి విన్నపాలను పూర్తిగా విస్మరించి, తమకు తోచిన విధంగా పనిచేశారన్నారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.81.40లక్షలతో చేపట్టిన మంచినీటి సరఫరా పథకాన్ని పునరుద్ధరించామని, కోనాయకుంటను మంచినీటిచెరువుగా మార్చి, వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించనున్నామని ప్రత్తిపాటి చెప్పారు. ఓగేరువాగులో పూడిక తీత పనులు ఇప్పటికే మొదలయ్యాయన్నారు. బొప్పూడి గ్రామపరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా లిఫ్ట్ నిర్వహణను సమర్థవంతమైన ప్రైవేట్ కంపెనీకి అప్పగించనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. గ్రామానికి చెందిన సంపన్నులు పీ-4లో భాగస్వాములు కావాలని, పేద కుటుంబాల్ని దత్తత తీసుకొని, వారి ఉన్నతికి సహకరించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, అంబటి సొంబాబు, గుంటూ కోటేశ్వరరావు, గుంటూ సుబ్బారావు, గంజి శ్రీనివాసరావు, గోపాలం శ్రీనివాసరావు, ఇబ్రహీం , జున్ను బాబు, యంపరాల కృష్ణ, బిక్షాలు, మహిళా నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత లేకుండా చూడండి

**అధికారులకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశం**

విజయవాడ, (చైతన్యరథం): ఖరీఫ్ సీజన్ ప్రారంభమై వరి నాట్లు పూర్తవుతున్నందున గన్నవరం నియోజకవర్గంలో ఎరువులు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. విజయవాడ రూరల్ మండలం, ఎనికేపాడు గ్రామంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం సాయంత్రం వ్యవసాయ శాఖ అధికారులు, నూతనంగా నియమితులైన పిఏసిఎస్ అధ్యక్షులు,



కార్యదర్శులతో ఎరువుల డిమాండ్, సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పంటల సాగు వివరాలను ఎరువుల డిమాండ్, అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ వ్యవసాయ పనులు ఊపందుకున్నందున అన్ని రకాల రసాయనిక ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎరువుల వ్యాపారం చేస్తున్న పీఏసీఎస్‌లో డిమాండ్ మేరకు ఎరువులు సరఫరా జరగకపోతే తన దృష్టికి తీసుకురావాలని సంబంధిత ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు రసాయనిక ఎరువుల వాడకంపై రైతులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు ఏవో బి.రంగనాథబాబు, ఉంగుటూరు ఏవో రమేష్, గన్నవరం ఏవో కే.శివప్రసాద్,విజయవాడ రూరల్ ఏవో కే.రఘురామ్, గన్నవరం టెక్నికల్ ఎవో ఏ. శ్రీనివాస్, పిఎసిఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కొండపర్వలో ఇంటింటికీ టీడీపీ

**పాల్గొన్న కేడీసీసీబీ చైర్మన్ నెట్టె రఘురాం**

వినుకొండ మండలం కొండపర్వ గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు 4.1" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రాయల సుబ్బారావు, మాజీ అధ్యక్షుడు మట్టా వేణుగోపాల్, దుర్గగుడి డైరెక్టర్ గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు (బుడ్డయ్య), స్థానిక నాయకులు సీహెచ్ రాజేంద్రప్రసాద్, కొంగల శ్రీనివాసరావు, పులపాక శ్రీనివాసరావు, అబ్బినేని మల్లి తదితరులు పాల్గొన్నారు.



# అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి ఉత్తరాంధ్రకు గర్వకారణం

**బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన**

బొబ్బిలి, (చైతన్యరథం): యావత్ భారత దేశంలో పరిచయం లేని వ్యక్తి మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు విజయనగరం జిల్లా వాసులకు ఎంతో గర్వకారణం అని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు, ఆదివారం రాత్రి బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలపై ఎంత అభిమానం ఉందో అశోక్ గజపతిరాజుకు గోవా గవర్నర్ గా పదవి రావడం, కింజరాపు రామ్మోహన్ నాయుడు కు కేంద్ర విమానాయ శాఖ మంత్రి చేయడం సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పల నాయుడును ఎంపీ చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యం అని ఎమ్మెల్యే బేబి నాయన



కొనియాడారు. ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు,ఆలయాలకు వేల ఎకరాలను దారాదత్తం చేసిన అశోక్ గజపతిరాజు ని గత వైసీపీ ప్రభుత్వం మానసిక ఒత్తిడికి గురిచేసి అవినీతి మరకలు అంటించే ప్రయత్నం చేసి అక్రమ కేసులు పెట్టి వేధించడంతో పాటు అవమానీయ వాక్యాలు వాడారని అటువంటి వారిని కూడా ఏరోజు దూషించే ప్రయత్నం చేయలేదని అన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను దోచుకోవడమే తప్ప ఇక్కడ నాయకులకు గౌరవం ఇవ్వలేదు అని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.గత టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చి న పరిశ్రమలను కూ డా ఉత్తరాంధ్ర నుంచి జగన్ రెడ్డి అండ్ ముఠా తరిమేసిందని ఆయన అన్నారు. కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పనులు దూసుకుపోతుందని ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టీసీఎస్ కాగ్నిజెంట్ గూగుల్ డేటా సెంటర్లు విశా ఖకు తరలివచ్చా యని అన్నారు. విశాఖలో ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్,భోగాపురం ఎయిర్ పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్,విశాఖ రైల్వే జోన్ ఇలా ఒక్క ఏడాదిలోని సాధించామన్నారు. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారు. ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చూపిస్తున్న ఆద రణ అభిమానానికి నిదర్శనమని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యే, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు నాయకులు పాల్గొన్నారు.

## యేదుపాటి ఆధ్వర్యంలో ఇంటింటికీ టీడీపీ

గుంటూరు, (చైతన్యరథం): 42 డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో మాజి కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం ద్వారా తల్లికి వందనం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు దీపం పథకం అమలుపై ఆరా తీశారు. యువతకు ఉద్యోగాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వస్తాయన్నారు. రైతు సంక్షేమం,అన్న క్యాంటీన్ పునరుద్ధరణ,చంద్రన్న, పవనన్న, మోడీ, సహకారంతో కూటమి ప్రభుత్వ ద్వారా ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి పదంలో నడుస్తుందన్నారు. విశాఖ నగరానికి సాఫ్ట్వేర్ కంపెనీలు పెట్టుబడులు, పెరిగాయి అని మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి పచ్చావా మల్లికార్జున, నెలకుర్తి వెంకట్రావు, యూనిట్ ఇన్చార్జి స్రవంతి, కేశన రమేష్, అలీ, పెద్ది దుర్గ, సంధ్య, స్వప్న, ఫణి, మైనార్టీ నాయకులు నజీబ్ తదితరులు పాల్గొన్నారు.



# విషం చిమ్ముతున్న వైసీపీ, బ్లూ మీడియా

**సాక్షి పేపర్‌లో డేట్, చికెన్ రేట్లు తప్ప అన్నీ అవాస్తవాలే, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలపై పనిగట్టుకుని దుష్ప్రచారం, మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

తూర్పు నాయుడుపాలెం, (చైతన్యరథం): ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ, బ్లూ మీడియా అదే పనిగా విషం చిమ్ముతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. ఆదివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి స్వామి పంపిణీ చేశారు. కొండపి నియోజకవర్గంలోని 83 మంది లబ్ధిదారులకు రూ.72 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహాయ నిధితో పేదల ప్రాణాలు కాపాడుతున్నారన్నారు. పెద్ద మొత్తంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తూ పేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్నారన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న మా ప్రభుత్వంపై వైసీపీ, బ్లూ మీడియా విషం చిమ్ముతోందని మండిపడ్డారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మేం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుంటే బ్లూ మీడియా పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.143 కోట్లతో హాస్టల్లకు మరమ్మతులు చేస్తున్నామన్నారు. 80 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. వైసీపీ హయాంలో హాస్టళ్లకు కనీసం మెయింటెనెన్స్ నిధులిచ్చిన పాపానపోలేదని విమర్శించారు. గత 5 ఏళ్లలో ఒక్కరోజైనా జగన్ విద్యార్థుల సంక్షేమం గురించి ఆలోచించాడా? హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం పెట్టాలన్న ఆలోచన జగన్ కి ఎందుకు రాలేదని నిలదీశారు. విద్యార్థులకు సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం పెడుతున్నామని వెల్లడించారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల విద్యార్థులకు 11 రకాల వస్తువులతో కాస్మోటిక్ కిట్స్ ఇవ్వనున్నాం. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లాకొక ప్రత్యేక వైద్యాధికారిని నియమించాం. గత విద్యా సంవత్సరంలో అనారోగ్యానికి గురైన సుమారు 20 మందికి పైగా విద్యార్థులను ప్రత్యేక వైద్యం అందించి ప్రాణాలు కాపాడామన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. విద్యార్థులకు మేలు చేస్తుంటే ఓర్వలేకనే వైసిపి బ్లూ మీడియా అక్కసు వెళ్లగక్కుతోంది. సాక్షి పేపర్ లో డేట్, చికెన్ రేట్ తప్ప ఏదీ వాస్తవం ఉండదన్నారు. స్మోకింగ్ ఆరోగ్యానికి హానికరం, సాక్షి బ్రేకింగ్ సమాజానికి హానికరమని మంత్రి డోలా ఎద్దేవా చేశారు.






**ఆత్మకూరు నియోజకవర్గం, చేజర్ల లోని మంత్రి గారి క్యాంప్ ఆఫీస్ లో ఆగస్టు 3వ తేదీన జరగనున్న దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ఆహ్వానించిన దర్శి మార్కెట్ కమిటీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు**



## బీద రవిచంద్రకు మాలేటి అభినందనలు

నెల్లూరు, (చైతన్యరథం): బీసీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్సీ బీద రవిచంద్రకు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేటి సుబ్బానాయుడు అభినందనలు తెలిపారు. వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ఎల్లప్పుడూ పాటుపడే బీద రవిచంద్ర గారికి ఇలాంటి అమూల్యమైన పదవి లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి మహోన్నతమైన పదవులు మరెన్నో అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే పులివర్తికి ఎంపీ దగుమళ్ల పరామర్శ



చిత్తూరు, (చైతన్యరథం): పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పాకాల మండలం, పులివర్తి వారి పల్లిలోని ఎమ్మెల్యే పులివర్తి నానిని పరామర్శించారు. అనంతరం నాని మాతృమూర్తి పులివర్తి లక్ష్మి భారతి చిత్రపటానికి పుష్పాలు సమర్పించి అంజలి ఘటించారు. అలాగే ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తాం

**టీడీపీ నేత ధర్మవరం సుబ్బారావు, డాక్టర్ గణేశ్ కుమార్**

నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని నిరుపేద షేక్ నజీమ కుటుంబానికి ధర్మవరం సుబ్బారావు, డాక్టర్ గణేష్ కుమార్ పొలిటికల్ టీంతో కలిసి 25 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 47 డివిజన్ ఉపాధ్యక్షుడు మదనం భేటీ ముని శేఖర్, బూత్ ఇంచార్జ్ లు, నీలకంఠ మునికృష్ణ, భవాని అశోక్, కంచి కృష్ణ, సునీల్ సింగ్ గౌడ్ మహిళా టీం, పూజారి అభిసారిక, కొత్తూరు శ్వేత తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ గణేష్ కుమార్ మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకపోయినా ఎంతోమందికి నిరుపేదలకు సహాయం అందించామని, అందిస్తూనే ఉంటామని తెలిపారు.



# దర్శి ఏఎంసీ చైర్మన్‌కు అభినందనలు

దర్శి, (చైతన్యరథం): టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సూచనల మేరకు ఆగస్టు 3వ తేదీన జరగనున్న దర్శి వ్యవసాయ




**ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం**

మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, టంగుటూరు, నాయుడుపాలెం గ్రామంలో మంత్రి క్యాంప్ ఆఫీస్‌లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామిని, ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలులోని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఒంగోలు లోని మారి టైం బోర్డ్ చైర్మన్ దాంచర్ల సత్యను. దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు స్వయంగా కలిసి ఆహ్వానించారు. వారితో పాటు దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టీడీపీ నాయకులు ఉన్నారు.

# చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ సుడిగాలి పర్యటన

**మంత్రి, ఎమ్మెల్యేలతో పలు కార్యక్రమాలకు హాజరు**

చిత్తూరు, (చైతన్యరథం): పార్లమెంటు సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు పార్లమెంటు పరిధిలోని తొమ్మిది మండలాల్లో ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు 27 వ తేదీ ఉదయం హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ముందుగా చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్‌తో కలిసి, చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం పద్మావతిపురంలోని టీడీపీ సీనియర్ నేత మాజీ మంత్రి స్వర్గీయ గాలి ముద్దుకృష్ణమ నాయుడు నివాసానికి చేరుకున్నారు. అక్కడికి విచ్చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, సి.ఆర్.రాజన్ కు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సాదర స్వాగతం పలికారు. గాలి ముద్దుకృష్ణమ నాయుడు నివాసంలో కాసేపు సమావేశమైన ఎంపీ ఎమ్మెల్యేలు నగరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనలో తొలి అడుగు వంటి పలు తాజా అంశాల పై చర్చించుకున్నారు. టీటీడీ సీనియర్ నేత స్వర్గీయ రమేష్ చంద్ర ప్రసాద్ కు ఘన నివాళులర్పించారు. తిరుపతి నుంచి నగరి నియోజకవర్గం,నింద్ర మండలం, ఉరూరు పేట గ్రామానికి చేరుకున్నారు. టీటీడీ సీనియర్ నేత స్వర్గీయ రమేష్ చంద్ర ప్రసాద్ సంతాప సభ నేపథ్యంలో ఆయన చిత్రపటానికి పుష్పాలు సమర్పించి అంజలి ఘటించారు. రమేష్ చంద్ర ప్రసాద్ కు ఘన నివాళులర్పించి ఆయన పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. టిడిపి శ్రేణులు కూడా చంద్ర ప్రసాద్ బాటలో నడిచి నింద్ర మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. నగరి నియోజకవర్గం, నింద్ర మండలం ఊరూరు పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ ఎన్ టి రామారావు కాంస్య విగ్రహాన్ని , జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి



రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం నగరి పుత్తూరు, కార్వేటి నగరం జీడి నెల్లూరు, ఎస్.ఆర్ పురం పెనుమూరు, పాకాల మండలాల్లో పర్యటించారు. యస్.ఆర్.పురం మండలం, పిల్లి గుండ్ల గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్‌తో కలిసి పాల్గొన్నారు. అక్కడ కాసేపు పార్టీ శ్రేణులతో సమావేశమై సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు. 2025 జూన్ నెల 26 తేది చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు శ్రీ గంధం నేని రమేష్ చంద్ర ప్రసాద్ ప్రధమ వర్ధంతి సందర్భంగా నింద్ర మండలంలోని ఉరూరు పేట గ్రామం నందు ఆయనకు సంతాపం తెలియజేసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీవెంట మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర చాప్ చైర్మన్ రవి నాయుడు, తిరుపతి నగర డిప్యూటీ మేయర్ ఆర్.సి.ముని కృష్ణ , చిత్తూరు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చిత్తూరు పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, నింద్ర మండలం టిడిపి నేత గంధమనేని రాజేష్ , తెలుగు దేశం పార్టీ నాయకులు రాజశేఖర్ నాయుడు, జయచంద్ర నాయుడు గంధమనేని జయశంకర్ నాయుడు, సునీల్, శ్రీధర్ యాదవ్ ఉన్నారు.

# కసాయినేత జగన్... కరుణామూర్తి చంద్రబాబు

## కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనపై ప్రజల్లో పూర్తి సంతృప్తి : జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



ఓబులవారిపల్లి, (చైతన్యరథం): మండలంలోని మంగంపేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి తోఉన్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇరిగేషన్ లోనే 18 వేల కోట్లు అప్పులుపెట్టిపోయాడన్నారు. ఖాజానా ఖాళీ అయినా, గత ప్రభుత్వంలో చేసిన అప్పులు తీర్చుకుంటూ, ఇరిగేషన్ లో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. సముద్రంలోకి వృధాగా పోయే 200 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించడానికే పోలవరం , బనకచర్ల ప్రాజెక్ట్ తలపెట్టామన్నారు. రాయలసీమ సస్యశ్యామలమయితే, తన ప్యాక్షన్ రాజకీయాలు చేయడానికి సాధ్యం కాదని జగన్ పోలవరం, బనకచర్ల ప్రాజెక్ట్ ను వ్యతిరేకిస్తున్నాడన్నారు. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలని చంద్రబాబు పని చేస్తుంటే, తీరుమారని వైసీపీనేతలు విధ్వంసం చేసేలారెచ్చగొడుతున్నారు. మానవత్వంలేని జగన్ కు ప్రజాస్వామ్యంలో ఉండే అర్హతలేదన్నారు. తలరాతలను మార్చే చంద్రబాబు కావాలో, తలకాయలు తొక్కించుకుంటూ వెళ్లే జగన్ కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. జగన్ అధికారంలోకి ఉన్న 5ఏళ్ళు ఒక్క టీచర్ పోస్ట్ భర్తీ చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంత మంది పిల్లలకు తల్లికివందనం అందించామన్నారు. ఇంట్లో ఎంత మంది బిడ్డలుంటే అంతమందికి మేనమామ అవుతాడని చెప్పిన భారతి రెడ్డి ఎన్నికలయ్యాక మాటమార్చ ఒక్కరికే మేనమామ అని చేతులు దులిపేసుకున్నారని ఎద్దేవా చేశారు. అన్నదాత సుఖీభవ నిధులు కేంద్రం విడుదల చేయగానే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కలిపి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం రైతులకు అందిస్తామన్నారు. ఆగష్టు 15 నుండి ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసేలా పనులుచేస్తున్నామన్నారు. పోలవరం ను వైసీపీ నేతలు ప్రశ్నార్థకం చేసి, ఇంక పోలవరం ను చూడలేము అన్నట్లు విధ్వంసం చేశారన్నారు. జగన్ హయాంలో రాష్ట్రం వదిలి వెళ్లిపోయిన పరిశ్రమలను తిరిగి తీసుకొచ్చి, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. 5 ఏళ్ళ వైసీపీ పాలనలో రాయలసీమకు వరప్రసాదం అయిన హంద్రీనీవాను గాలికొదిలేశారన్నారు. ఒక్క రూపాయి ఖర్చు చేయకుండానే చంద్రబాబు హంద్రీనీవా ద్వారా 3850 క్యూసెక్కులు వచ్చేలా పనులుపూర్తిచేశారన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌కు జగన్ ఒక్క రూపాయలు కూడా ఖర్చు చేయలేదన్నారు. పించా ప్రాజెక్ట్ కొట్టుకుని భారీ వరద వస్తుంటే, ఇసుక దోపిడీ కోసమే అన్నమయ్య ప్రాజెక్ట్ గేట్లు తెరవలేదన్నారు. దీంతో 15 గ్రామాలు నీటి మునగగా 42 మంది చనిపోతే, కనీసం పరామర్శించడానికి తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రాలేదన్నారు. అన్నమయ్య డ్యామ్ పునరుద్ధరణకు సాంకేతిక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. రైల్వే కోడూరు పట్టణంలో గుంజున ఏరుకు రక్షణ గోడ కోసం 39 కోట్లు నిధులు విడుదల చేసాంత్వరలోనే గాలేరు నగరి పనులు పెండింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. రైల్వే కోడూరు టీడీపీ ఇన్చార్జి ముక్క రూపనంద్ రెడ్డి మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో చెరువులు వంకలు చాలా చోట్ల దెబ్బతిన్నాయని, వాటి పునరుద్ధరణకు పది కోట్ల రూపాయల నిధులివ్వాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# బీసీ హాస్టళ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?

## జగన్‌కు మంత్రి సవిత సవాల్



అమరావతి, (చైతన్యరథం): కూటమి, వైసీపీ ప్రభుత్వాల హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి తీసుకున్న చర్యలపై చర్చకు సిద్ధమా..? అని మాజీముఖ్యమంత్రి జగన్‌కు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత సవాల్ విసిరారు. అయిదేళ్ల పాటు బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను గాలికొదిలేసిన వ్యక్తి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ నీలి మీడియాలో తప్పుడు రాతలు రాస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ఏనాడూ సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే బీసీ విద్యార్థులకు గత ప్రభుత్వం పెట్టిన రూ.150 కోట్ల బకాయిలను చెల్లించడమే కాకుండా, హాస్టళ్ల మరమ్మతులకు, నిర్మాణాలకు నిధులు మంజూరు చేశామన్నారు. ఎప్పటికప్పుడు డైట్ బిల్లులతో పాటు కాస్మొటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామన్నారు. కూటమి ఎమ్మెల్యేలు తమ సొంత నిధులతో హాస్టళ్లను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇదీ తమ ప్రభుత్వానికి, కూటమి ఎమ్మెల్యేలకు పేద పిల్లల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఆదివారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. రెండ్రోజుల నుంచి జగన్ రెడ్డి తన సొంత నీలి మీడియాలో హాస్టళ్ల పిల్లల గురించి మొసలి కన్నీరు కారుస్తున్నాడన్నారు. ఆయన చేసిన తప్పులన్నీ తమ ప్రభుత్వానికి అంటగడుతూ, వార్తలు రాయిస్తున్నారన్నారు. జగన్ రెడ్డి తీరు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని, చిన్న పిల్లలు కూడా నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

### మీ బకాయిలు మేం చెల్లించాం...

'అయిదేళ్లలో బీసీ బిడ్డలకు మీరు పెట్టిన రూ.150 కోట్ల బకాయిలను మా ప్రభుత్వం చెల్లించింది' అని మంత్రి సవిత తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డల కష్టాలను చూసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చలించిపోయారన్నారు. అధికారంలోకి రాగానే గత ప్రభుత్వ బకాయిలు చెల్లించారన్నారు. ఒకవైపు అప్పులు చెల్లిస్తూనే. మరోవైపు వంట పాత్రల కొనుగోలుకు రూ.18 కోట్లు, హాస్టళ్ల మరమ్మతులకు రూ.13 కోట్లు, హాస్టళ్ల వసతి గదులు నిర్మాణానికి రూ.25 కోట్లు అందజేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధికి రూ.40 కోట్ల సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధులు సేకరించి అందజేశామన్నారు. ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు, కాస్మొటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామన్నారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా పేద పిల్లలు పోటీ పడాలని, బీసీ హాస్టళ్లలో ఎస్సార్ శంకరన్ సెంటర్లు, సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్ లు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు జగన్ రెడ్డి పెట్టిన డైట్ బిల్లులు, కాస్మొటిక్ ఛార్జీల బకాయిలు కూడా తమ ప్రభుత్వమే చెల్లించిందన్నారు. ఎంజేపీ స్కూళ్ల విద్యార్థుల ట్రంకు పెట్టెలు, వంట పాత్రల కోసం రూ.నాలుగు కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తున్నామని, స్పోర్ట్స్ కిట్లు కూడా అందజేస్తున్నామని తెలిపారు.

### సొంత నిధులతో హాస్టళ్ల అభివృద్ధి

ఒకవైపు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తుంటే, మరోవైపు టీడీపీ, బీజేపీ, జనసేనకు చెందిన కొందరు ఎమ్మెల్యేలు, ఎంపీలు సొంత నిధులు పేద విద్యార్థుల కోసం వెచ్చిస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. తనతో సహా 56 మంది ఎమ్మెల్యేలు తమ నియోజక వర్గాల్లోని హాస్టళ్ల అభివృద్ధికి సొంత నిధులు ఖర్చు చేశారన్నారు. పేదల విద్యార్థుల అభ్యున్నతి పట్ల తమ ప్రభుత్వానికి, కూటమి ఎమ్మెల్యేలకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శమని మంత్రి సవిత వెల్లడించారు.

### చర్చకు సిద్ధమా..?

కూటమి ప్రభుత్వం, వైసీపీ ప్రభుత్వ హయాంలో హాస్టళ్ల అభివృద్ధికి తీసుకున్న చర్యలకు చర్చలకు సిద్ధమా..? అని జగన్ కు మంత్రి సవిత ఛాలెంజ్ విసిరారు. అయిదేళ్ల వైసీపీ పాలనా కాలంలో ఏనాడైనా హాస్టళ్లను సందర్శించారా..? అని ప్రశ్నించారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులకు ఇప్పటికే లక్ష దుప్పట్లు అందజేశామన్నారు. మరో రెండు లక్షల దుప్పట్లను త్వరలో అందజేయబోతున్నామన్నారు. ప్రతి అంశాన్నీ రాజకీయం చేయడం, డైవర్షన్ పాలిటిక్స్ తెరతీయడం జగన్ కు, వైసీపీ నాయకులకు అలవాటైపోయిందన్నారు. 2014-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిన ఎంజేపీ స్కూళ్లు 70 నుంచి 80 శాతం పూర్తయినా తరవాత వచ్చిన జగన్ వాటి నిర్మాణాలను పూర్తి చేయలేదన్నారు. ఆయా స్కూళ్ల నిర్మాణాలకూ కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. పీ-4 మోడల్ లో బీసీ హాస్టళ్లను మరింత అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు.

### ఐదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశావ్...?

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... హాస్టళ్ల గురించి, వాటిలో చదివే పేదల పిల్లల గురించి ఏనాడూ పట్టించుకోలేదని మంత్రి సవిత మండిపడ్డారు. అయిదేళ్లలో ఏ ఒక్క హాస్టల్ అభివృద్ధికి కూడా రూపాయి ఇవ్వలేదన్నారు. డైట్ బిల్లులు రూ.110 కోట్లు, కాస్మొటిక్ ఛార్జీలకు రూ.31.02 కోట్లు, వసతి గృహాల్లో చేపట్టిన మరమ్మతులకు రూ.9 కోట్లు .. ఇలా రూ.150 కోట్ల ను బీసీ విద్యార్థులకు బకాయిలు పెట్టారన్నారు. కనీసం విద్యుత్ బల్బు కాలిపోయినా, కుళాయి ట్యాప్ విరిగిపోయినా పట్టించుకోలేదన్నారు. అయిదేళ్ల కాలంలో ఏనాడూ హాస్టళ్లను సందర్శించిన పాపాన పోలేదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను గాలికొదిలేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ అయిదేళ్లూ ఏం చేశారని జగన్ ను మంత్రి సవిత నిలదీశారు.



## ఘనంగా సింగిల్ విండో అధ్యక్షుల ప్రమాణస్వీకారం

### - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గం రోళ్ల, ఆగళి మండలాల సింగల్ విండో అధ్యక్షులు ఆదివారం కొలువుదీరారు. రోళ్ల మండలం సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఆగళి మండలం సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా ఏడీసీసీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డితో కలిసి రెండు మండలాల్లో ప్రమాణ స్వీకారం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు రోళ్ల, ఆగళి మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సింగల్ విండో అధ్యక్షులు ప్రమాణస్వీకారం అనంతరం వారిని ఎమ్మెల్యే అభినందించారు. పార్టీ తమకు అప్పగించిన బాధ్యతలను గౌరవించాలని, ప్రజలకు, కార్యకర్తలకు ఉత్తమ సేవలు అందించాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సుపరిపాలనలో తొలిఅడుగు

శాంతిపురం, (చైతన్యరథం): కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం, కడపల్లి గ్రామపంచాయతీలో ఖాళీ గానూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంల ఉత్సాహంగా సాగింది. కడ అడ్వైజర్ కమిటీ మెంబర్ సుగుణమ్మ గడపగడపకీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వం ద్వారా రావలసిన వస్తున్నాయా లేదా వివరిస్తూ ఆప్యాయంగా పలకరించారు. తమ బంధుమిత్రుల్లో తాను ఒకరిలా కలిసిపోతూ కుప్పం నియోజకవర్గ పరిధిలో ఏ ఒక్క కార్యక్రమంలో నైనా దుర్గా పాల్గొన్నారు. తనకంటూ ఓ గుర్తింపు తీసుకున్న మహిళ గతంలోనూ ఎన్నో అవమానాలు అరెస్టులు ఒడిదుడుకులు భరిస్తూ అన్నిటినీ మించి పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ నా కుటుంబానికి నేనే రక్షగా ఉండాలి అంటూ ముందుకు నడుస్తూ ఎన్నడూ నిరుత్సాహ పడకుండా ప్రతి కార్యక్రమంలోనూ తాను ఒక కుటుంబ సభ్యురాలుగా నిలిచారు. తెలుగుదేశం కుటుంబ సభ్యులు కోయినట్ దొరస్వామి మాజీ బూత్ కన్వీనర్ బాలకృష్ణ సీనియర్ కార్యకర్త తిమ్మప్పన్న వార్డ్ నెంబర్ సుబ్రహ్మణ్యంపాల్గొన్నారు.



# స్పోర్ట్స్, స్పేస్ స్టార్టప్‌లకు ముందుకురండి

**స్పేస్ డేకు సూచనలు పంపాలి - మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ**



ఢిల్లీ: దేశంలో స్పోర్ట్స్ స్టార్టప్‌లు పెట్టేందుకు యువ పారిశ్రా మికవేత్తలు ముందుకురావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, యువత ఆ దిశగా ఆలోచనలు చేయాలని కోరారు. 124వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడా రంగంలోని స్టార్టప్‌లకు పూర్తి మద్దతు ఇస్తా నని ప్రతిజ్ఞ చేశారు. విజ్ఞానం, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో భారత్ సాధించిన విజయాలపై ప్రస్తావిస్తూ ఇటీవలి కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయి.. అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్ (ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్)కు వెళ్లి వచ్చాక దేశమంతా ఆనందంతో పొంగిపోయిందన్నారు. అలాగే చంద్రయాన్-3ని విజయ వంతంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని చెప్పారు. భారత విద్యార్థులు స్పేస్ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారని, ప్రతివిద్యార్థి ఓ కొత్త ఆలోచనతో ముందుకు వస్తున్నారని తెలిపా రు. భారత్‌లో ఐదేళ్ల క్రితం 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్ర మే ఉండేవని.. ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. 'ఇన్‌స్పైర్ మనక్ అభియాన్' గురించి మాట్లాడుతూ ఈ పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమమని.. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని దీనికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 23వ తేదీన నేషనల్ స్పేస్ డే సందర్భంగా దేశ ప్రజలు తమ సూచనలు, సలహాలు పంపాలని పిలుపునిచ్చారు. ఇందుకు నమో యాప్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు.

# తిరువతిరై ఉత్సవానికి మోదీ

**గంగైకొండ చోళపురం ఆలయం సందర్శన**



అరియలూర్ (తమిళనాడు): చోళ చక్రవర్తి రాజేంద్ర చోళ 1 జయంతి సందర్భంగా ఇవాళ తమిళనాడులో తిరువతిరై ఉత్సవం వైభవంగా సాగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గంగైకొండ చోళపురం ఆలయంలో జరుగుతున్న ఈ ఉత్సవానికి హాజరయ్యా రు. ప్రధాని సాంప్రదాయ దుస్తులైన తెల్లటి ధోతి, తెల్ల చొక్కా మెడలో ధరించే అంగవస్త్రంతో ఆలయానికి చేరుకున్నారు. ఆల యంలోని స్థానిక పండితులు ఆయనకు స్వాగతం పలికారు. అనం తరం ప్రధాని ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తమిళనా డులో తన రెండురోజుల పర్యటన చివరిరోజున రాజేంద్ర చోళుడు 1 ఆగ్నేయాసియాకు సముద్ర యాత్ర చేసి 1,000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న స్మారక కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. గంగైకొండ చోళపురం ఆలయ నిర్మాణ ప్రారంభానికి గుర్తుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

తూత్తుకుడి విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ ప్రారంభం

మాల్దీవుల పర్యటన ముగించుకున్న మోదీ శనివారం రాత్రి తమిళనాడులోని తూత్తుకుడికి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. తమిళ వస్త్ర సాంప్రదాయంలో వచ్చారు. విమానాశ్రయంలో కొత్త టెర్మినల్‌ను ప్రారంభించారు.

# సిలబస్‌లో ఆపరేషన్ సిందూర్ పాఠం




ఢిల్లీ: దేశంలోని విద్యార్థులకు దేశభక్తి, జాతీయ భద్రత, సైనిక వ్యూహం, దౌత్యం ప్రాముఖ్యతను బోధించాలని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ప్రత్యేక మాడ్యూల్‌ను సిద్ధం చేస్తోంది. ఈ మాడ్యూల్ రెండు భాగాలుగా విభజిస్తారు. ఒకటి 3- 8 తరగతుల విద్యార్థుల కోసం, మరొకటి 9 నుంచి 12 తరగతుల విద్యార్థుల కోసం రూపొందిస్తారు. ఆపరేషన్ సిందూర్ సమ యంలో భారత సైన్యం చూపిన ధైర్యసాహసాలతో పాటు ఆదిత్య ఎల్1, చంద్రయాన్ అంతరిక్ష మిషన్లు, ఇటీవల శుభాన్షు శుక్లా 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)'కు వెళ్లిన అంశాలను కొత్త సిలబస్‌లో చేర్చనున్నారు.

ఆపరేషన్ సిందూర్ అంశాన్ని పాఠ్యాంశంలో చేర్చాలనే ఆలోచనతో ఉన్నట్లు గతంలోనే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించారు. భావిభారత పౌరులైన విద్యార్థుల్లో దేశభక్తిని, జాతీయ భావనను పెంపొందించాలనే లక్ష్యంతో తాజాగా ఎన్‌సీఈఆర్‌టీ కీలక ముందడుగు వేసింది.

ప్రిలిమినరీ స్థాయి నుంచి ఉన్నత స్థాయి విద్యార్థుల వరకూ ఆపరేషన్ సిందూర్‌పై ప్రత్యేక సిలబస్ రూపకల్పనకు సన్నాహాలు చేస్తోంది. ఒక్కో మాడ్యూల్ 8 నుంచి 10 పేజీల వరకూ ఉంటుంది. ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్‌లో పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్ అనుసరించిన వ్యూహాత్మక, సైనిక ప్రతిస్పందన, దౌత్యపరమైన చిక్కులు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను పాఠ్యాంశాల్లో కవర్ చేస్తారు.

**ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్‌లో చర్చ**

వర్షాకాల సమావేశాల సందర్భంగా వారంరోజుల పాటు పార్లమెంటు కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ పై సోమవారం నుంచి లోక్‌సభలో ప్రత్యేక చర్చ ప్రారంభం కానుంది. ఈ ఆపరేషన్‌పై అధికారిక చర్చ జరగాలని ప్రతిపక్షాలు సైతం సెషన్ మొదటి రోజున గట్టిగా డిమాండ్ చేశాయి. మూడురోజుల పాటు కొనసాగే 16 గంటల చర్చలో రక్షణ మం త్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కీలక ప్రసంగాలు చేసే అవకాశం ఉంది.

## రేవ్ పార్టీపై పోలీసులు దాడి

**- ఏక్‌నాథ్ ఖడ్సే అల్లుడు సహా ఏడుగురి అరెస్టు**

రేవ్ పార్టీపై దాడులు జరిపిన పుణె పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. ఆదివారం తెల్లవారుజామున ఓ అపార్ట్‌మెంట్‌పై దాడి చేసి నార్కొటిక్స్, హుక్కా సెటప్ పాటు లిక్కర్‌ను సీజ్ చేశారు. అరెస్టయిన వారిలో మహారాష్ట్ర మాజీ మంత్రి ఏక్ నాథ్ ఖడ్సే అల్లుడు ప్రాంజల్ ఖేవాల్కర్ ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఏడుగురు నిందితులను కోర్టులో హాజరు పరచగా.. ఈ నెల 29వరకు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ తీర్పు వెలువరించింది. ఈ అంశంపై ఎన్సీపీ (శరద్‌పవార్) నేత, మాజీ మంత్రి ఏక్‌నాథ్ ఖడ్సే స్పందించారు. పోలీసుల దాడులు రాజకీయ ప్రేరేపితమై ఉండొచ్చని, దీనిపై విచారణ జరిపించాలని కోరారు. ప్రాంజల్ ఖేవాల్కర్ సతీమణి రోహిణి ఖడ్సే ప్రస్తుతం ఎన్సీపీ (ఎస్పీ) మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్నారు.

వివరాల్లోకి వెళ్తే.. మహారాష్ట్రలోని పుణెలో ఖరాడి ప్రాంతంలోని స్టుడియో అపార్ట్మెంట్‌లో రేవ్ పార్టీ జరుగుతోందన్న సమాచారంతో ఆదివారం తెల్లవారుజామున 3.30గంటల సమయంలో క్రైం పోలీసులు దాడులు చేసినట్లు డీసీపీ నిఖిల్ పింగలే మీడియాకు వెల్లడించారు. ఈ దాడుల్లో 2.7 గ్రాముల కొకైన్ లాంటి పదార్థం, 70 గ్రాముల గంజాయిలాంటి పదార్థాలతో పాటు హుక్కా పాట్, లిక్కర్, బీర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో ఏడుగురిని అరెస్టు చేశామని.. అరెస్టయిన వారిలో ప్రాంజల్ ఖేవాల్కర్‌తో పాటు నిఖిల్ పోప్టాని,, సమీర్ సయ్యద్, శ్రీపాద్ యాదవ్, సచిన్ భోంబే, ఈషా సింగ్, ప్రాచీ శర్మ ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. వీరందరిపైనా మాదకద్రవ్యాల నిరోధక చట్టంలో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామన్నారు. నిందితులను వైద్య పరీక్షల కోసం తరలించామని.. ఇంకా నివేదికలు రావాల్సి ఉందన్నారు.

**స్పందించిన సీఎం ఫడణవీస్**

ఈ ఘటనపై సీఎం దేవేంద్ర ఫడణవీస్ నాగపూర్లో స్పందించారు. "ఈ విషయం గురించి నేను మీడియాలోనే చూశాను. ఉదయం నుంచి నేను వేర్వేరు కార్యక్రమాల్లో పాల్గొన్నా. నేనూ ఈ విషయాన్ని మీడియాలోనే చూశాను. ఉదయం నుంచి వేర్వేరు కార్యక్రమాలకు హాజరవుతున్నా. అందువల్ల దీని గురించి నాకు అసలు సమాచారం తెలియదు. మీడియాలో వచ్చిన కథనాలను చూస్తే.. పోలీసులు ఒక రేవ్ పార్టీని ఛేదించారు. అక్కడ కొందరు పట్టుబడ్డారు. డ్రగ్స్ కూడా దొరికాయని సమాచారం. వివరాలు అందిన తర్వాతే దీనిపై మాట్లాడగలను. ప్రాథమికంగా చూస్తే ఆ ప్రదేశంలో నేరం జరిగినట్లు కనబడుతోంది" అని తెలిపారు.

## మానసాదేవి ఆలయంలో తొక్కిసలాట

**ఆరుగురి మృతి: 25 మందికి గాయాలు**

ఉత్తరాఖండ్: హరిద్వార్‌లోని మానసాదేవీ ఆలయంలో ఆదివారం ఉదయం జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు దుర్మరణం చెందారు. మరో 25 మంది గాయాలపాలయ్యారు. ఆలయంలోకి వెళ్లే నడక దారిలో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. దారిలో ఓ చోట ఒక్కసారిగా భక్తులు దూసుకు రావడంతో రద్దీ పెరిగి కలక లానికి దారి తీసింది. కొందరు వెనక్కు తిరిగి వెళ్లే ప్రయత్నంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. కొందరు ఊపిరాడక స్పృహ తప్పి పడిపోయారు. గాయపడ్డ వారిని అంబులెన్సుల్లో స్థానిక ఆసుపత్రు లకు సిబ్బంది తరలించారు. ఈ లోపు దేవాలయం సిబ్బంది వెంటనే అప్రమత్తమై పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ విషయ మై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని గర్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే మీడియాకు తెలిపారు.

హరిద్వార్‌లోని ప్రముఖ దేవాలయాల్లో మానసాదేవి ఆలయం కూడా ఒకటి. మానసాదేవి, చండీ దేవి, మాయాదేవి ఆలయాలను స్థానికులు సిద్ధ పీఠాలుగా పిలుస్తారు. హరిద్వార్‌లో గంగానదికి సమీపంలోని ఓ చిన్న కొండపై మనసా దేవీ ఆలయం ఉంది. ఈ ఆలయంలో కొలువైన నాగ దేవతను స్థానికులు సకల కోరికలను నెరవేర్చే కల్పవల్లిగా పూజిస్తారు. తమ మనోభీష్టాలు నెరవేరాలం టూ భక్తులు అక్కడ చేతికి తోరణం కట్టుకుని కోరికలు తీరాక మళ్లీ వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. చేతికి కట్టుకున్న పవిత్ర తోరణాన్ని అక్క డే తీసేస్తారు. ఈ దేవాలయానికి చేరుకునేందుకు మెట్ల మార్గం, రోప్ వే రెండూ అందుబాటులో ఉన్నాయి. అధిక శాతం మంది రోప్‌వే ద్వారా ఆలయానికి వెళుతుంటారు.

# మళ్లీ రంగంలోకి ట్రంప్

**చర్చలకు కంబోడియా, థాయ్‌లాండ్ రెడీ**



థాయ్‌లాండ్, కంబోడియా దేశాధినేతలు కాల్పుల విరమణ చర్చలను తక్షణం ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నారని డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ప్రస్తుతం స్కాట్‌లాండ్ పర్యటనలో ఉన్న ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా ఈ పోస్టు పెట్టారు. కంబోడియా ప్రధాని హున్ మానెట్, థాయ్‌లాండ్ ఆపద్ధర్మ ప్రధాని ఫుంథామ్ వెయెయిచాయ్‌తో తాను వేర్వేరుగా సంప్రదింపులు జరిపినట్టు తెలిపారు. ఇరు దేశాల ఘర్షణ ఇలాగే కొనసాగితే అమెరికాతో వాణిజ్యావకాశాలు కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించినట్టు తెలిపారు. 'ఇరు దేశాలు తక్షణ కాల్పుల విరమ ణకు సిద్ధంగా ఉన్నాయి. అమెరికాతో వాణిజ్య పరమైన చర్చలకు కూడా ఉత్సుకతతో ఉన్నాయి. కానీ వాళ్ల ఘర్షణ సద్దుమణిగే వరకూ వాణిజ్య చర్చలు సబబు కాదని మేము భావిస్తున్నాము. కాబట్టి, తక్షణ కాల్పుల విరమణకు ఇద్దరు రెడీ అయ్యారు. ఇరు దేశాలతో కలిసి పనిచేసే అవకాశం రావడం నాకు గర్వకారణం. అవి గొప్ప చరిత్ర, సంస్కృతి ఉన్న దేశాలు. భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య శాంతి నెలకొని ఉండాలని కోరుకుంటున్నాను. ఇరు దేశాలతో వాణిజ్య ఒప్పందాల కోసం ఎంతో ఉత్సుకతతో ఎదురు చూస్తున్నా' అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనపై థాయ్‌లాండ్ విదేశాంగ శాఖ ఆచితూచి స్పందించింది. ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపింది. కాల్పుల విరమణకు సూత్రప్రాయంగా మాత్రమే అంగీకరించినట్టు ఆపద్ధర్మ ప్రధాని పేర్కొన్నారు. కంబోడియా కూడా నిజాయతీగా వ్యవహరించాలని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇక ట్రంప్ ప్రతిపాదనను కంబోడియా ప్రధాని కూడా అంగీకరించినట్టు అక్కడి ప్రభుత్వ సన్నిహిత మీడియా రాసుకొచ్చింది. ఇరు దేశాల మధ్య 800 కిలోమీటర్ల సరిహద్దు విషయంలో అస్పష్టత తాజా ఘర్షణలకు దారి తీసింది. కొన్ని దశాబ్దాలుగా ఈ వివాదం కొనసాగుతోంది. ముఖ్యంగా రెండు పురాతన హిందూ దేవాలయాల విషయం వివాదాస్పదంగా మారింది. ఈ దేవాలయాలున్న ప్రాంతాన్ని ఇరు దేశాలు తమదిగా ప్రకటించుకున్నాయి. 2011లో జరిగిన ఘర్షణల్లో 20 మృతి చెందారు. మే నెలలో సరిహద్దు వద్ద జరిగిన కాల్పుల్లో ఓ కంబోడియా సైనికుడి మృతితో ఇరు దేశాల మధ్య వివాదం మళ్లీ మొదలైంది. చివరకు యుద్ధ వాతావరణానికి దారి తీసింది. ఈసారి సరిహద్దు వద్ద చెలరేగిన ఘర్షణల్లో 33 మంది కన్నుమూశారు. ఆయా ప్రాంతాల్లోని 1.68 లక్షల మందిని ఇరు దేశాల ప్రభుత్వాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

# గాజాపై దాడులకు విరామం

**ఇజ్రాయెల్ కీలక నిర్ణయం**



గాజాలో ఆకలి కేకలు మిన్నంటుతున్న వేళ ఇజ్రాయెల్ కీలక నిర్ణయం తీసుకుంది. గాజాకు ఆహారం, ఔషధాలు చేర్చేందుకు వీలుగా ఓ మూడు ప్రాంతాలపై దాడులకు స్వల్ప విరామం ప్రకటించింది. ప్రతి రోజు కొన్ని గంటల పాటు దాడులకు విరామం ఇచ్చి మానవతా సాయం అందేందుకు సహకరిస్తామని ఆదివారం తెలిపింది. జన సాంద్రత అధికంగా ఉన్న చోట్ల ఈ స్వల్ప కాలిక కాల్పుల విరమణ అమలవుతుందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ఓ ప్రకటనలో తెలిపింది. ఇజ్రాయెల్ ప్రకటన ప్రకారం, గాజాలోని అల్ మావాసీ, దయిర్ అల్ బలాహ్, గాజా సిటీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 8 గంటల వరకూ ఇజ్రాయెల్ ఎలాంటి మిలిటరీ చర్యలను చేపట్టదు. మిగిలిన ప్రాంతాల్లో మాత్రం దాడులు ఎప్పటిలాగే కొనసాగుతాయి. తదుపరి ఆదేశాలు వెలువడే వరకూ ఇది అమల్లో ఉంటుంది. ఇక గాజాకు సాయాన్ని తరలించేందుకు కొన్ని ప్రత్యేక మార్గాలను ఎంపిక చేసి సురక్షితమైనవిగా గుర్తిస్తామని వెల్లడించింది. ఈ మార్గాల్లో ప్రతి రోజూ ఉదయం 6 నుంచి రాత్రి 11 గంటల వరకూ ఆహారం, ఔషధాలు, ఇతర అవసరాలను తరలించొచ్చని పేర్కొంది. సామాన్య పౌరుల రాకపోకలను ఈ మార్గాల్లో అనుమతిస్తున్నట్టు వెల్లడించింది. జూలై 27 నుంచి ఈ మార్గా లు శాశ్వత ప్రాతిపదికన అందుబాటులోకి రానున్నాయి. ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలతో సంప్రదింపుల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఇజ్రాయెల్ వర్గాలు తెలిపాయి. మరోవైపు, ఇజ్రాయెల్ శనివారం నుంచి హెలికాప్టర్ల ద్వారా గాజాకు నిత్యావసర వస్తువులను చేర్చడం ప్రారంభించింది. ఇతర దేశాలు మానవతా సాయాన్ని ఎయిర్ డ్రాప్ చేసేందుకు శుక్రవారమే అనుమ తించింది. ఈ నేపథ్యంలో యూకే సహా పలు దేశాలు గాజాకు భారీ ఎత్తున అవసరమైన వస్తువులను తరలిస్తున్నాయి. ఈజిప్టు నుంచి కూడా నిత్యావసరాల తరలింపు ప్రారంభమైంది. గాజాపై ఆహారం సంక్షోభం ముంచుకొస్తోందన్న ఐక్యరాజ్య సమితి హెచ్చరికలు, అంతర్జాతీయ ఒత్తిడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ తాత్కాలిక దాడుల విరమణకు అంగీకరించింది.

# థాయ్-కంబోడియా మధ్య ఉద్రిక్తతలు

**అడ్వైజరీ జారీ చేసిన భారత్**



కంబోడియా, థాయిలాండ్ మధ్య రాజుకున్న సరిహద్దు ఉద్రిక్త తలు యుద్ధానికి దారితీసేలా కనిపిస్తున్నాయి. ఇరుదేశాలు పరస్ప ర దాడులు కొనసాగిస్తున్న దృష్ట్యా భారత దౌత్య కార్యాలయం భారతీయులకు ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. కంబోడియాలో నివసిస్తున్న భారతీయులు, కంబోడియాను సందర్శించాలనుకునే వారూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కంబోడియాలోని మతపరమైన, పర్యాటక ప్రదేశాలను సందర్శనకు వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ థాయిలాండ్-కంబోడియా సరిహద్దులో ఉన్న నగరాలకు ప్రయాణించకూడదని స్పష్టం చేసింది. కంబోడియాలోని భారతీయులు నిరసనలు, జనసమూహాలకు దూరంగా ఉండాలని.. హింసాత్మకంగా మారే అవకాశముందని అడ్వైజరీలో పేర్కొంది.

**భద్రతా మండలి అత్యవసర సమావేశం**

థాయ్-కంబోడియా ఘర్షణలను పరిష్కరించడానికి ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసిం ది. తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం కోసం కంబోడియా పిలు పునివ్వగా.. బ్యాంకాక్ చర్చలకు సమ్మతించినట్టు ఐక్యరాజ్యసమితి లోని కంబోడియా రాయబారి ఛియా కియో వెల్లడించారు.

# మళ్లీ పెళ్లి చేసుకున్న సిన్వర్ భార్య

**తుర్కియే పారిపోయి వివాహం**



జెరుసలేం: ఇజ్రాయెల్ దాడిలో హమాస్ మిలటరీ కమాండర్ యాహ్యా సిన్వర్ మృతిచెందిన కొన్ని నెలల తర్వాత ఆయన భార్యకు సంబంధించిన ఆసక్తికరమైన సమాచారం బయటకు వచ్చింది. సిన్వర్ భార్య సమర్ మహమ్మద్ అబూ జమర్ గాజా నుంచి పారి పోయి తుర్కియే చేరుకుంది. అక్కడ ఆమె మరో వివాహం చేసుకుంది. ఇజ్రాయెల్ వార్తా సంస్థ ఈ విషయం వెల్లడించింది. అబు జమర్ ఫోర్జరీ డాక్యుమెంట్లతో రాఫా సరిహద్దు మీదుగా ఈజిప్టుకు చేరుకుని అక్కడి నుంచి తుర్కియేకు వెళ్లినట్టు మీడియా వర్గాలు తెలిపాయి. అక్కడ ఆమె మరో వివాహం చేసుకుందని, ఇందుకు హమాస్ రాజకీయ బ్యూరోలోని సీనియర్ అధికారి ఫాతీ హమ్మద్ సహకరించాడని పేర్కొన్నాయి. గత జనవరిలో అబూ జమర్ తన పిల్లలతో సహా హమాస్ టన్నెల్‌లోకి వెళు _న్న ఫుటేజ్‌ను ఇజ్రాయెల్ మిలటరీ విడుదల చేసింది. దీంతో ఆమె అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోయిందనే ఊహాగానాలు వెలువడ్డాయి. సిన్వర్ మరణించడంతో ఆమె గాజాను వదిలి తుర్కియే పారిపోయినట్టు తాజా సమాచారం బయటకు వచ్చింది. కాగా, యాహ్యా సిన్వర్ సోదరుడు మహమ్మద్ సిన్వర్ కూడా ఇజ్రాయెల్ దాడుల్లో మరణించాడు. అప్పట్నించీ ఆయన భార్య నజ్వా సిన్వర్ ఆచూకీ బయటకు రాలేదు. అయితే తమ భర్తలిద్దరూ మరణించడానికి ముందే నజ్వా, అబూ జమర్ కలిసి రాఫా సరిహద్దుల మీదుగా గాజా నుంచి బయటపడినట్టు చెబుతు న్నారు. అయితే, ఈ విషయాన్ని హమాస్ అధికారికంగా ధ్రువీకరించ లేదు. ఘర్షణల సమయంలో తమ నాయకుల కుటుం బాలను బయటకు తరలించేందుకు కోవర్ట్ నెట్‌వర్క్‌ను నడిపించడం హమాస్‌కు అలవాటేనని, ఇందుకోసం ఫోర్జరీ డాక్యుమెంట్లు, నకిలీ మెడిక ల్ రికార్డులు సృష్టించడం, ఇందుకు మిత్రదేశాల దౌత్య కార్యాలయాల సహకారం తీసుకోవడం జరుగుతుందని ప్రాంతీయ పరిశీల కులు తెలిపారు.

# తూర్పు కాంగోలో చర్చిపై కాల్పులు

**- 21 మంది మృతి**



ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటుదారులు రెచ్చిపోయారు. ఓ చర్చి ప్రాంగణంలో జరిపిన దాడుల్లో దాదాపు 21 మంది మృతి చెందారు. తూర్పు కాంగో కోమాండాలోని ఓ క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో అలైడ్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) సభ్యులు తెల్లవారుజామున ఒంటిగంట సమయంలో కాల్పులకు తెగబడ్డారు. ఈ హింసాత్మక ఘటనలో అనేక ఇళ్లు, దుకాణాలు కూడా దహనమయ్యాయి.

"సాయుధ తిరుగుబాటుదారులు దాదాపు 21మందిని కాల్చిచంపారు. మూడు మృతదేహాలు కాలిపోయిన స్థితిలో లభ్యమయ్యాయి. అదేవిధంగా అనేక ఇళ్లు దహనమయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి" అని ఓ సామాజిక కార్యకర్త మీడియాకు వెల్లడించారు. కాంగో సైనిక ప్రతినిధి సైతం ఈ దాడులను ధ్రువీకరించారు. అయితే.. ఈ ఘటనలో 10 మంది మరణించినట్లు చెప్పారు.

ఇస్లామిక్ స్టేట్తో ముడిపడి ఉన్న ఏడీఎఫ్ తిరుగుబాటు సంస్థ.. ఉగాండా, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. పౌరులే లక్ష్యంగా అనేక సంవత్సరాలుగా దాడులకు పాల్పడుతోంది.

2013 నుంచి ఇప్పటివరకు దాదాపు 6,000 మందిని బలిగొన్నట్లు నివేదికలు ఉన్నాయి. ఏడీఎఫ్పై అమెరికా, ఐరాస భద్రతామండలిలు ఆంక్షలు విధించాయి.






# సుందర్, జడేజా సెంచరీలు

◆ డ్రాగా ముగిసిన నాలుగో టెస్ట్
◆ అద్భుత బ్యాటింగ్ ద్వయం


ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్

మాంచెస్టర్ ఇంగ్లాండతో జరిగిన నాలుగో టెస్ట్‌లో భారత బ్యాటర్లు అద్భుతం చేశారు. పరుగుల ఖాతా తెరవకముందే రెండు వికెట్లు పడటంతో ఓటమి తప్ప దనుకున్న మ్యాచ్‌లో గొప్పగా పోరాడారు డ్రాగా ముగించారు. ఐదు సెషన్ల పాటు బ్యాటింగ్ కొనసా గించి మ్యారు. డ్రాగా ముగించిన తీరు అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. రెండో ఇన్నింగ్స్లో 174/2 తో ఐదో రోజు ఆటను ప్రారంభించిన భారత్.. 425/4తో నిలిచి డ్రా చేసుకుంది. రవీంద్ర జడేజా (107, 185 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్), వాషింగ్ట న్ సుందర్ (101, 206 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీలు చేసి భారత్కు గట్టెక్కించారు. కెప్టెన్ శుభమన్ గిల్ (103, 238 బంతుల్లో 12 ఫోర్లు) కూడా కతరం చేశాడు. కేవల్ రాహుల్ (90, 230బంతుల్లో 8 ఫోర్లు) సెంచరీ చేసే ఛాన్స్ మిస్ చేసుకున్నాడు. తొలి ఇన్నింగ్స్ లో భారత్ 3588. ఇంగ్లాండ్ 669 పరుగులకు ఆలౌటయ్యాయి. ఐదో రోజు ఆట మొదలైన కాసేపటికే కేవెల్ రాహుల్ ఓవర్ నైట్ స్కోరుడు మరో మూడు పరుగులే జోడించి వెనుదిరిగాడు. అతడిని స్టోన్స్ వికెట్లు ముందు దొరకబుచ్చుకున్నాడు. లంచ్ బ్రేక్ ముంగిట శుభమన్ గిల్ (ఓవర్ నైట్ స్కోరు 73) సెంచరీ చేసిన తర్వాత ఆర్చర్ బౌలింగ్లో పెవిలియన్ చేరాడు. ఈ క్రమంలో భోజన విరామ సమయానికి భారత్ 223/తో నిలిచింది. ఈ దశలో జడేజా, సుందర్ ఎంతసేపు క్రీజులో నిలుస్తారు? అని అభిమానుల్లో ఆందోళన నెలకొంది. కానీ, వీరిద్దరూ. అంచనా లకు మించి ప్రదర్శన చేశారు. సుందర్ (116 బంతుల్లో), బడేజా (86 బంతుల్లో) ఒకే ఓవర్లో అర్ధ శతకాలు పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో టీ విరామ సమయానికి భారత్ 322/4తో నిలిచి ఆధిక్యంలో వచ్చింది. చివరి సెషన్లో భారత్ బ్యాటర్లు ఇంగ్లాండ్ బ్యాటర్లకు ఏ. మాత్రం అవకాశం ఇవ్వలేదు.








### సెంచరీల ముంగిట డ్రా కోసం..

సుందర్ 80, జడేజా 89 పరుగుల వద్ద ఉండగా ఇంగ్లాండ్ కెప్టెన్ స్టోక్స్ మ్యాచ్ కోసం ప్రతిపాదన చేశాడు. కానీ, ఎంతో గొప్పగా పోరాడి భారత్ను ఓటమి నుంచి గట్టెక్కించిన వీరిద్దరూ. సెంచరీలు చేసేంత వరకు జన్నింగ్స్ కొనసాగించాలని టీమ్ ఇండియా నిర్ణయించుకుని ఆ ప్రతిపాదనను తిరస్క రించింది. రూట్ బౌలింగ్‌లో సుందర్ హ్యాట్రిక్ ఫోర్లు బాది 90ల్లోకి వచ్చారు. తర్వాత బ్రూక్ వేసిన ఓవర్లో జడేజా సిక్స్ కొట్టి సెందర్ పూర్తి చేసుకున్నాడు. బ్రూక్ వేసిన మరుసటి ఓవర్లో ఫోర్ బాది 20కి చేరుకున్న సుందర్.. అదే ఓవర్లో చివరి బంతికి డబుల్ తీసి టెస్టుల్లో తొలి సెంచరీ అందుకున్నాడు. దీంతో మ్యాచ్ ను ముగిస్తున్నట్లు డ్రాగా ముగించడానికి ఇరుజట్లు అంగీక రించాయి. ఇంగ్లాండ్ కెప్టెన్ స్టోక్స్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో స్టోక్స్ బ్యాటింగ్‌లో 141 పరుగులు, బంతితో ఐదు వికెట్లు తీశాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ పడగొట్టాడు. సిరీస్‌లో ఐదో (చివరి) బెస్టు గురువారం (జులై 31) నుంచి మొదలుకానుంది. ఈ మ్యాచ్ గెలిస్తేనే భారత్ సిరీస్‌ను 2-2తో సమం చేస్తుంది. కాగా పంత్ ఐదో టెస్టుకు దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. గాయం కారణంగా మొదటి ఇన్నింగ్స్‌లో కొంత ఇబ్బంది పడిన విషయం తెలిసిందే.

# ప్రపంచ చెస్ ఫైనల్

## రెండో గేమ్ డ్రా..
## నేడు టైబ్రేకర్‌తో ఫలితం



బటూమి (జార్జియా): మహిళల ప్రపంచ చెస్ ఫైనల్ తొలి గేమ్ ఊహించి నట్టుగానే హెూరాహెూరీగా సాగింది. వెటరన్ గ్రాండ్‌మాస్టర్ కొనేరు హంపి- యువ సంచలనం దివ్యా దేశ్‌ముఖ్ నడుమ శనివారం మూడు గంటలపాటు జరిగిన క్లాసికల్ మొదటి గేమ్ 41 ఎత్తుల తర్వాత డ్రాగా ముగిసింది. ఫలితంగా హంపి, దివ్య చెరో అర పాయింట్‌తో సమంగా నిలిచారు. ఆదివా రం రెండో గేమ్ జరిగింది. ఈ గేమ్ కూడా డ్రాగా ముగిసింది. విజేతను నిర్ణయించేందుకు సోమవారం టైబ్రేకర్ నిర్వహిస్తారు. ఇక మూడో స్థానం కోసం తలపడుతున్న చైనా గ్రాండ్‌మాస్టర్లు లీ టింగ్జీ-టోన్ జోంగ్యి కూడా తొలి గేమ్‌ను డ్రాగా ముగించి చెరో అర పాయింటు పంచుకున్నారు. వీరిద్దరి రెండో గేమ్ కూడా ఆదివారం జరిగింది. రెండుసార్లు వరల్డ్ ర్యాపిడ్ చాంపి యన్ హంపి నల్లపావులతో డ్రా చేసుకోవడంతో రెండో గేమ్‌లో ఆమె తెల్లపావులతో ఆడింది. ఇక..హంపితో మొదటి గేమ్‌లో తెల్లపావులతో క్వీన్స్ గాంబిట్ ఓపెనింగ్‌తో దివ్య పోటీని ప్రారంభించింది. వినూత్నమైన ఎత్తులతో ఆరంభం లో పైచేయి సాధించింది. అయితే క్వీన్, రూక్‌తో హంపి ఎదురు దాడికి దిగింది. తొలి గంటలో..ఎత్తులు వేసేందుకు 19 ఏళ్ల ఇంటర్నేషనల్ మాస్టర్ దివ్య సుదీర్ఘ సమయం తీసుకుంది. దాంతో సమయభావంతో ఆమె ఒత్తిడికి లోనైంది.. మరోవైపు హంపి ప్రశాంతంగా..వ్యూహాత్మక ఎత్తులతో పట్టుబిగిం చింది. ఇద్దరూ ఎత్తులకు పైఎత్తులు వేయడంతో మిడిల్ గేమ్‌కొచ్చే సరికి పోరు రసవత్తరంగా మారింది. ఇక..ఎండ్ గేమ్‌లో అటు హంపి, ఇటు దివ్యకు గెలు పు అవకాశాలు కనిపించాయి. కానీ ఎవరూ రిస్క్ తీసుకొనేందుకు ప్రయ త్నించలేదు. దాంతో ఇద్దరూ డ్రాగా ముగించేందుకు మొగ్గు చూపారు. ఆదివారం కూడా డ్రా కావడంతో సోమవారం టైబ్రేకర్ జరగనుంది.